## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:328 | మంగళవారం జులై 01 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# వి సి & రిజిస్ట్రార్ పైన కోర్టు ధిక్కరణ కేసు..!!




(SHOW CAUSE NOTICE BEFORE ADMISSION)
IN THE HIGH COURT OF ANDHRA PRADESH AT AMARAVATI
(ORIGINAL JURISDICTION)
MONDAY, THE SIXTEENTH DAY OF JUNE,
TWO THOUSAND AND TWENTY FIVE
:PRESENT:
THE HONOURABLE SRI JUSTICE SUBBA REDDY SATTI
CONTEMPT CASE NO: 1357 OF 2025

Between:
Dr.C.Sarada, W/o.T.Srinivasa Rao, Aged about 57 years, Principal Scientist Horticulture and Head of Quality Testing Center, Lam, Guntur District.
...Petitioner
AND
1. Sri Kona Sasidhar, IAS, Principal Secretary, State of Andhra Pradesh, Higher Education Department, Secretariat Building, Amaravati, Guntur District.
2. Dr. B.Sreenivasulu, Dr. YSR Horticulture University, Rep. by Registrar, Venkataramannagudem, West Godavari, West Godavari District.
3. Dr. K.Gopal, The Vice Chancellor, Dr.YSR Horticulture University, Venkataramannagudem, West Godavari, West Godavari District.
...Respondents

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ జూన్ 30 జనసముద్రం న్యూస్**

> జన సముద్రం న్యూస్ ఎఫెక్ట్..!!
> ఉద్యాన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె. గోపాల్ మరియు రిజిస్ట్రార్ డాక్టర్ బి. శ్రీనివాసులు పైన కోర్ట్ దిక్కారణ కేసు.
> కావాల్సిన వారికి కీలక పదవులు కట్టబెట్టుతున్న వైనం.
> వైస్ ఛాన్సలర్ రిటైర్మెంట్ సమీపించేకొద్ది అనేక తప్పుడు నిర్ణయాలు.

వైయస్సార్ ఉద్యాన యూనివర్సిటీ గుంటూరు లాం ఫారం, క్వాలిటీ టెస్టింగ్ సెంటర్ హెడ్ డాక్టర్ సి. శారద, ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఉద్యాన యూనివర్సిటీ ఇంచార్జి వైస్ ఛాన్సలర్ డా. కె. గోపాల్ మరియు రిజిస్ట్రార్ డా. బి. శ్రీనివాసులు పైన హై కోర్టు నందు కోర్టు దిక్కారణ కేసు వేశారు. వివరాలు ఇలా ఉన్నాయి గుంటూరు లాం పరిశోధనా కేంద్రం లో ప్రొఫెసర్ గా చేస్తున్న డాక్టర్ సి. శారదా యూనివర్సిటీ ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం అసోసియేట్ డైరెక్టర్ అఫ్ రీసెర్చ్ పదవికి దరఖాస్తు చేసుకున్నారు. నిబంధనల ప్రకారం ఈ అసోసియేట్ డైరెక్టర్ అఫ్ రీసెర్చ్ పదవికి దరఖాస్తుకు కనీసం ఐదు సంవత్సరాలు సర్వీస్ ఉండాలి. కానీ ఇంచార్జి వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె. గోపాల్ కు అత్యంత సన్నిహితుడికి ఆ పదవిని కట్టబెట్టాలనే ఉద్దేశంతో ఆ వ్యక్తి కి కనీస సర్వీస్ ప్రొఫెసర్ గా ఐదేళ్లు లేనందున ఆ పదవికి కనీస సర్వీస్ ఐదు నుండి మూడు సంవత్సరాలకు తగ్గిస్తూ మళ్ళీ నోటిఫికేషన్ ఇచ్చారు. అలా తగ్గించడం సరికాదని డాక్టర్ సి. శారదా హై కోర్టుకు అశ్రాయించగా కోర్టు యూనివర్సిటీ నిర్ణయాన్ని తప్పుపట్టుతూ నిలుపుదల చేసింది. హై కోర్టు ఉత్తర్వులను సైతం లెక్కచేయకుండా ఐదు సంవత్సరాలు సర్వీస్ లేనప్పటికి తమకు అనుకూలమైన వ్యక్తిని కోస్టల్ జోన్ కి అసోసియేట్ డైరెక్టర్ అఫ్ రీసెర్చ్ గా నియమించినారు. కోర్టు ఆర్డర్ ను ఉల్లాంఘించినందుకు డాక్టర్ సి. శారదా మళ్ళీ హై కోర్టును ఆశ్రయించి డాక్టర్ కె. గోపాల్ వైస్ ఛాన్సలర్ మరియు డాక్టర్ బి. శ్రీనివాసులు రిజిస్ట్రార్ పైన చర్యలు తీసుకోవాలంటూ కోర్టు దిక్కారణ కేసు వేశారు. ఏది ఏమైనా యూనివర్సిటీ పరిపాలన వ్యవహారాలు చూసే రిజిస్ట్రార్ తన అధికారాలను మరిచి కేవలం పదవీ కాంక్షతో ఇంచార్జి వైస్ ఛాన్సలర్ ఏది చెబితే అది తూ.చా. తప్పకుండ చేస్తున్నారని ఉద్యోగుల నుండి అనేక విమర్శలు ఉన్నాయి. నిబంధనలను దిక్కరించి ఇష్టారాజ్యాంగ చేసే వారిని కీలక పదవుల నుండి తొలగించాలని విశ్వావిద్యాలయం ఉద్యోగులు కోరుతున్నారు అంతేగాక తప్పుడు నిర్ణయాలతో పదవులు మరియు పదోన్నతులు ఇస్తూ ఉద్యోగులు కేసులు వేస్తే అధికార హోదాలో ప్రభుత్వ సొమ్మును లక్షల్లో లాయర్ ఫీజులకు చెల్లిస్తున్నారని ఇది సరైనది కాదని తమ పైన నమోదైన కేసు ఖర్చులు కూడా అధికారులే చెల్లించాలని దీనిపైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు కోరుతున్నారు.

# క్వాంటమ్ కంప్యూటింగ్‌ను అందిపుచ్చుకోవాలి

- »అమెరికా సిలికాన్ వ్యాలీ లాగే మన క్వాంటమ్ వ్యాలీ
- »ఐటీపై ఆలోచన చేస్తే చాలదు... ఎకోసిస్టమ్ క్రియేట్ చేయాలి
- »వాట్సాప్ చాట్ బోట్ ద్వారానే ప్రభుత్వ సర్వీసులు సేవలు
- »గ్రీన్ ఎనర్జీలో ఏపీ చాలా బలంగా ఉంది
- »ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలకు వేదికగా హైదరాబాద్




మిగతాది 2లో

# పాశమైలారం ఘటనపై సిఎం రేవంత్ దిగ్భాంతి

## క్షతగాత్రులకు మెరుగైన వైద్యానికి ఆదేశం



సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో పేలుడు ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో భారీ పేలుడు సంభవించిన వెంటనే వివరాలు ఆరా తీసారు. సిగాచీ రసాయన పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు ఎగిసిపడి పలువురు దుర్మరణం చెందారు. ఈ ప్రమాదంలో పదిమిది మంది కార్మికులు మృతి చెందారు.

2లో..

# సంపాదకీయం

## స్మార్ట్ మీటర్‌ను తిప్పికొట్టారు

### బెంగాల్ ప్రజల ప్రణాళికాబద్ధ ప్రతిఘటన
### ప్రజాందోళనలతో దిగొచ్చిన మమత సర్కారు

ప్రీపెయిడ్ స్మార్ట్ మీటరింగ్ ప్రాజెక్టు పశ్చిమ బెంగాల్లో నిలిచిపోయింది. ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని నిలిపివేస్తూ జూన్ 9న ఆ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రజా ఉద్యమం సాధించిన ఘన విజయమిది. ఈ తరహా విజయం గత పదిహేనేళ్లలో ఇదే తొలిసారి.

విద్యుత్ రంగం వ్యూహాత్మక ప్రాధాన్యత కలిగినది. ఈ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు ఈ ప్రాధాన్యతను పూర్తిగా తెలుసుకొని, ప్రజలకు సోదాహరణంగా వివరించి వారిని కార్యాచరణలోకి దించితే అహంకారపూరిత పాలకులను సైతం వణికించగలవని మరోసారి రుజువైంది.

**ఆటంకాలను అధిగమించి..**

ఈ ఉద్యమం ఎదుర్కొన్న ప్రధానమైన ప్రమాదాల్లో ఒకటి దీన్ని ''అభివద్ధి వ్యతిరేక ఉద్యమంగా'' ముద్ర వేసేందుకు పాలకులు, ఉన్నతాధికార వర్గాలు చేసిన ప్రయత్నం. కార్పొరేట్లు తీసుకొచ్చే సాంకేతిక మార్పులకు వ్యతిరేకంగా పోరాడే ప్రతి సందర్భంలో ఎదురయ్యే సాధారణ అవరోధమే ఇది. అయితే, ఈ విధమైన సాంకేతిక ప్రయోగాల వెనుక పాలక వర్గాల అసలైన ఉద్దేశాలను, వాటి ప్రభావాలను కార్మిక వర్గం మరియు సామాన్య ప్రజలపై ఎలా పడతాయో, ప్రజలలో స్పష్టంగా వెల్లడించడంవల్లనే ఈ విజయం సాధ్యపడింది. స్మార్ట్ మీటర్ కార్యక్రమం వెనుక దాగి ఉన్న కార్పొరేట్ ప్రయోజనాలను బహిర్గతం చేయడంలో ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఈఈఎఫ్ఐ) కీలక పాత్ర పోషించింది. ప్రజాధనాన్ని కొల్లగొట్టి, ప్రైవేట్ కంపెనీల లాభాలను కాపాడేందుకు రూపొందించిన ఈ వివాదాస్పద ప్రణాళిక వెనుక దాగి ఉన్న ఉద్దేశాలను సమర్థవంతంగా బహిర్గతం చేసింది.

రీవ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్డీఎస్సెస్) పేరిట కేంద్ర ప్రభుత్వం బలవంతంగా అమలు చేయాలనుకుంటున్నది ప్రీపెయిడ్ స్మార్ట్ మీటరింగ్ పథకం. ఈ స్కీమ్ ప్రకారం, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయడమే కాకుండా, వాటిని ప్రైవేట్ కార్పొరేట్ సంస్థల ద్వారా టోటెక్స్ విధానంలో నిర్వహించాల్సిందిగా కేంద్రం షరతులు విధించింది. ప్రైవేట్ కంపెనీలు కోట్ చేసిన ఈ మీటర్ల సగటు ధర రూ. 10,000 నుంచి రూ. 13,000. వాటి గరిష్ఠ ఆయుష్షు ఆరేడు సంవత్సరాలు మాత్రమే. అంటే, ప్రతి గహ వినియోగదారు సంవత్సరానికి అదనంగా సుమారు రూ. 2,000 భారం భరించాల్సి వస్తుంది. రాష్ట్ర డిస్కామ్‌లకూ, ప్రజలకూ దీని వల్ల ప్రయోజనం ఏమీ ఉండదు.

**అసలు ఉద్దేశాలను వెలికితీయడం**

ప్రీపెయిడ్ స్మార్ట్ మీటరింగ్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఎందుకు పోరాటం చేయాల్సి వచ్చిందో, ప్రజలకు ఎదురయ్యే అసలైన ప్రమాదాలేంటో స్పష్టంగా కనుగొని, వాటిని సమర్థంగా చెప్పటం కీలకమ్మైంది. ఈ విధానం వల్ల సామాన్య ప్రజలపై పడే భారాలను వివరించడం ముఖ్యమైనది.

ప్రీపెయిడ్ మీటరింగ్ విధానం అనేది వినియోగదారుల డబ్బుతో కంపెనీలు తమ వ్యాపారం నడపడమే. పైగా, ప్రీపెయిడ్ బ్యాలెన్స్ పూర్తయిన ప్రతిసారి అది కంపెనీ తప్పిదం వల్లనే అయినా ఆ ఇంటికి విద్యుత్ సరఫరా తక్షణమే ఆగిపోతుంది. ఈ విధానం ద్వారా ప్రభుత్వ సబ్సిడీలన్నింటినీ, ముఖ్యంగా పేదలు, రైతులకిస్తున్న రాయితీలను సమూలంగా తొలగించబోతున్నారు. గ్యాస్ సబ్సిడీలను డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (ఐడ్బీ) పద్ధతిలో మార్చినప్పుడు జరిగిన పరిస్థితి అందరికీ తెలిసిందే. అదే విధంగా, వినియోగదారుడే తన మీటర్ ఖర్చును భరించాల్సి ఉండడం వల్ల ఒక కొత్త ఆర్థిక భారం పడనుంది. ఇంకా, ఈ ప్రాజెక్టు ద్వారా ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలు డిస్కామ్‌ల నెట్‌వర్క్‌లోకి ప్రవేశించేందుకు టెక్నికల్ మెకానిజాన్ని కల్పిస్తోంది. స్మార్ట్ మీటరింగ్‌తో వినియోగదారులను ఓపెన్ ఎలక్ట్రిసిటీ మార్కెట్‌లోకి నెట్టివేయడానికి మార్గం వేసి, డైనమిక్ ప్రైసింగ్ విధానాలను అమలు చేయడానికి అనుకూలంగా మారబోతోంది. అంతేకాక, సామాన్యుల వ్యక్తిగత విద్యుత్ వినియోగ డేటా, ప్రదేశాల వారీగా సమూహాల వినియోగ వివరాలను అంతర్జాతీయ మార్కెట్ దందాల్లో పాల్గొనే బడా కంపెనీలకు అప్పగించనుంది. దీంతో, వారు డిమాండ్ ప్యాటర్న్‌లను తేల్చి, ప్రజలపై 'టైమ్ ఆఫ్ డే టారిఫ్' పేరుతో అధిక, డిమాండ్ ఆధారిత రేట్లను విధించే అవకాశం కలుగుతుంది. ఈ ప్రాజెక్టు వెనుక దాగి ఉన్న ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలను ప్రజలకు సులువుగా అర్థమయ్యేలా బహిర్గతం చేయడం ఉద్యమ ప్రతినిధుల బాధ్యత.

రాష్ట్ర డిస్కామ్‌లు తమ ఆదాయ వసూలు కోసం ప్రైవేటు స్మార్ట్ మీటరింగ్ ఏజెన్సీలపై ఆర్థికంగా ఆధారపడే పరిస్థితి ఏర్పడుతుంది. ముఖ్యంగా సైబర్ దాడుల వల్ల గ్రిడ్ వైఫల్యాలు జరిగే ప్రమాదముంది. ఈ ప్రాజెక్టు అసలు ఉద్దేశ్యం సాంకేతిక అభివద్ధి గానీ, కేంద్ర గ్రాంట్లను సమర్థంగా వినియోగించడం గానీ కాదు. ఇది పూర్తిగా ప్రైవేటీకరణ, కార్పొరేట్ నియంత్రణకు మార్గం వేయడమే.

**ఉద్యమ ప్రణాళిక**

కార్యాచరణ ప్రణాళికలో మొదట కేంద్ర ప్రభుత్వ స్మార్ట్ మీటరింగ్ ప్రాజెక్టు వెనుక దాగి ఉన్న అసలైన ప్రయోజనాలను గుర్తించడం, వాటిని విశ్లేషించడం, విద్యుత్ ఉద్యోగులకు అవగాహన కల్పించడం నుంచే ప్రారంభమైంది. అంతే కాకుండా, ఈ అంశాన్ని రైతులు, కార్మికులు, చిన్న వాణిజ్యవేత్తలు, సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల యజమానులు వరకు తీసుకెళ్లడం రెండవ ముఖ్యమైన కార్యాచరణ. ఈ విస్తత ప్రచారాన్ని విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు పట్టుదలతో, నిబద్ధతతో చేపట్టారు. ప్రతి జిల్లాలో వినియోగదారుల-ఉద్యోగుల సదస్సులు నిర్వహించారు. అనంతరం సమితి, గ్రామ పంచాయితీ, వార్డు స్థాయిలో సమావేశాలు, ప్రచార సభలు జరిగాయి. నివాస సంక్షేమ సంఘాల వరకు ఈ ఉద్యమం తక్కువ సమయంలోనే విస్తరించింది.

ఈ ప్రాజెక్టు తక్షణ ప్రమాదాలే కాదు, దీర్ఘకాలిక ప్రభావాలు ఏమిటో సవివరంగా,

## పాశమైలారం ఘటనపై సిఎం
## రేవంత్ దిగ్భ్రాంతి

మొదటి పేజీ తరువాయి

ఘటనాస్థలంలో ఐదుగురు.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ముగ్గురు చనిపోయారు. పేలుడు ధాటికి కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం ఎగిరిపడ్డారు. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. దీంతో క్షతగాత్రులకు సత్వర వైద్యం అందించాలని సిఎం ఆదేశించారు.

## 5 దేశాలు.. 8 రోజులు.. ప్రధాని
## మోదీ విదేశీ పర్యటన ఇలా!



దిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ఎనిమిది రోజుల పాటు ఐదు దేశాల్లో పర్యటించనున్నారు. జులై 2 నుంచి ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాల్లో ఆయన పర్యటిస్తారని కేంద్ర విదేశాంగ శాఖలోని ఆర్థిక సంబంధాల కార్యదర్శి దమ్ము రవి వెల్లడించారు. ఐదు దేశాల పర్యటనలో భాగంగా తొలుత జులై 2, 3 తేదీల్లో ఘనాలో పర్యటిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఘనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారన్నారు. ఇరు దేశాల ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని సమీక్షించి.. ఆర్థిక, ఇంధన, రక్షణ సహకారంపై భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఉన్న అవకాశాలపై నేతలిద్దరూ చర్చించే అవకాశం ఉన్నట్లు తెలిపారు.

బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొనేందుకు బ్రెజిల్ వెళ్తున్న ప్రధాని.. ఈ నేపథ్యంలో గ్లోబల్ సౌత్‌లోని పలు కీలక దేశాలతో భారత్ సంబంధాలను విస్తరించడమే లక్ష్యంగా తన పర్యటన కొనసాగించనున్నారు. దీంతో గత 11 ఏళ్లలో మోదీ అత్యంత సుదీర్ఘమైన దౌత్య పర్యటనల్లో ఇదీ ఒకటి కానుంది. జులై 9 వరకు కొనసాగే ఎనిమిది రోజుల పర్యటనలో ప్రధాని రెండు ఖండాలను కవర్ చేయనున్నారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఒకేసారి ఐదు దేశాల్లో పర్యటించడం ఇది రెండోసారి. 2016లో ఆయన అమెరికా, మెక్సికో, స్విట్జర్లాండ్, ఆఫ్ఘనిస్థాన్, ఖతార్‌లో ఒకేసారి పర్యటించారు. అలాగే, 2015 జులైలో ఆయన ఎనిమిది రోజుల పాటు ఆరు దేశాల్లో పర్యటించారు. ఆ సమయంలో రష్యాతో పాటు మధ్య ఆసియా దేశాల్లో మోదీ పర్యటన కొనసాగింది.

ఇకపోతే.. ఈసారి జరగనున్న సుదీర్ఘ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ తొలుత జులై 2, 3 తేదీల్లో ఘనాలో పర్యటిస్తారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఘనాలో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం. ఈ పర్యటన సందర్భంగా మోదీ.. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని సమీక్షించనున్నారు. ఆర్థిక, ఇంధన, రక్షణ సహకారం తదితర అంశాలపై ఆ దేశాధ్యక్షుడితో చర్చిస్తారని విదేశాంగ శాఖ తెలిపింది. అనంతరం ప్రధాని ట్రినిడాడ్ అండ్ టొబాగొలలో జులై 3, 4 తేదీల్లో పర్యటించనున్నారు. 1999 తర్వాత ఈ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి. అనంతరం జులై 4న అర్జెంటీనాకు వెళ్లనున్న ప్రధాని మోదీ.. 5వ తేదీ వరకు అక్కడే పర్యటిస్తారు. రక్షణ, వ్యవసాయం, మైనింగ్, చమురు, గ్యాస్, పునరుత్పాదక ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడులు వంటి కీలక రంగాల్లో ఇరు దేశాల భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించే అంశంపై అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలేతో విస్తృత చర్చలు జరుపుతారు. ప్రధాని ద్వైపాక్షిక పర్యటన భారత్, అర్జెంటీనా మధ్య బహుముఖ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది.

అనంతరం బ్రెజిల్‌లో 5నుంచి 8వ తేదీ వరకు ప్రధాని మోదీ పర్యటిస్తారు. బ్రెజిల్‌లోని రియో వేదికగా జరగనున్న 17వ బ్రిక్స్ సదస్సులో పాల్గొని ప్రపంచంలో పలు అంశాలపై అభిప్రాయాలను పంచుకోనున్నారు. ప్రపంచ పాలనా సంస్కరణలు, శాంతి, కృత్రిమ మేధస్సును బాధ్యతాయుతంగా ఉపయోగించడం, వాతావరణం, ప్రపంచ ఆరోగ్యం, ఆర్థిక అంశాలతో పాటు పలు కీలక అంశాలను ప్రస్తావించే వకాశం ఉంది. అలాగే, ఈ సదస్సు నేపథ్యంలోనే పలువురు దేశాధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. అనంతరం 9న నమీబియాకు వెళ్లి.. ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. నమీబియా పార్లమెంటులోనూ ప్రధాని ప్రసంగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. నమీబియాలో ప్రధాని పర్యటన ఆ దేశంతో భారత్‌కు ఉన్న బహుముఖ, లోతైన చారిత్రక సంబంధాలను పునరుద్ఘాటిస్తోందని విదేశాంగ శాఖ పేర్కొంది.

# క్వాంటమ్ కంప్యూటింగ్‌ను అందిపుచ్చుకోవాలి

మొదటి పేజీ తరువాయి

క్వాంటమ్ కంప్యూటింగ్‌ను మనం అందిపుచ్చుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచించారు. 1990లలో ఇంటర్నెట్ వల్ల ప్రపంచం ఓ గ్లోబల్ విలేజ్‌గా మారిందని ఉద్ఘాటించారు. ఐటీపై ఆలోచన చేస్తే చాలదు... దానికి ఎకోసిస్టమ్ క్రియేట్ చేయాలని సూచించారు. ఇప్పుడు హైదరాబాద్ ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలకు వేదికగా మారిందని వెల్లడించారు. క్వాంటమ్ వ్యాలీపై విజయవాడలోని ఓ హోటల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నేషనల్ వర్క్‌షాప్ నిర్వహించారు. దీనికి ఐటీ, ఫార్మా, వాణిజ్య, నిర్మాణ రంగాలకు చెందిన దిగ్గజ కంపెనీల ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. 1995 టెక్నాలజీ రివెల్యూషన్‌ను ఇండియా పొందింది.. దానిలో తన పాత్ర కూడా ఉందని గుర్తుచేసుకున్నారు సీఎం చంద్రబాబు.ఏపీకి ఎన్నో అడ్వాంటేజీలు ఉన్నాయని.. శ్రీహరికోట రాకెట్ లాంచింగ్ ఇక్కడే ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఏరోస్పేస్ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని అన్నారు. ఏపీ గ్రీన్ ఎనర్జీలో చాలా బలంగా ఉందని చెప్పారు. 1989లో కుప్పం నుంచి పోటీచేస్తూ ఒక పబ్లిక్ మీటింగ్‌లో తాను ఎలక్ట్రానిక్ ఎక్స్ఛేంజ్ తెస్తానని చెప్పానని.. అయితే ఆ విషయంతో తన ప్రత్యర్థులు తప్పుపట్టారని గుర్తుచేశారు. ప్రభుత్వ సర్వీసులు అన్నిసేవలను ఆగస్టు 15వ తేదీ నాటికి వాట్సాప్ చాట్ బోట్ ద్వారానే నిర్వహిస్తాయని స్పష్టం చేశారు. జనవరి ఒకటోవ తేదీ నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ అమరావతి నుంచి ప్రారంభమవుతుందని ప్రకటించారు. దీనికోసం ఎకో సిస్టంతో పాటు యూజ్ కేస్‌లు కూడా రావాలని సూచించారు. టాప్ ఏఐ యూసేజ్‌లో చైనా, యూఎస్, ఇండియా మాత్రమే ముందు ఉన్నాయని వివరించారు. టీసీఎస్ మనతో ముందునుంచి ట్రావెల్ చేస్తోందని.. ఇప్పుడు డేటాలింక్‌పై పనిచేస్తుందని చంద్రబాబు వెల్లడించారు. 'నిజానికి క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ప్రమోట్ చేయాలనుకున్నాం. దీనిపై ముఖ్యమైన వ్యక్తులను ఆహ్వానించాలనుకున్నాం. ఆ సమయంలోనే భారత ప్రభుత్వం క్వాంటమ్ కంప్యూటింగ్



మిషన్‌ను అనౌన్స్ చేసింది. వెంటనే కామకోటి మా వద్దకు వచ్చి ఈ విషయం చెప్పారు. వెంటనే నేను కేంద్ర ప్రభుత్వాన్ని అడిగా... వారు ఓకే చెప్పారు. ఎలా ముందుకు వెళ్లాలని కూడా అడిగాం.

ఈ రంగంలో మరింతమంది ముందుకు రావాలని ఎకో సిస్టంను టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ ద్వారా చేయగలిగాం. ఐటీపై ఆలోచన చేస్తే చాలదు... దానికి ఎకోసిస్టం క్రియేట్ చేయాలి. ఐటీని నేను 1983-84లోనే అప్లైడ్ చేశాను. లోకేష్ పుట్టిన సమయం అది. దానిలో భాగంగా నేను అమెరికా వెళ్లాను.... మైక్రోసాఫ్ట్‌తో పాటు అన్ని నగరాలు తిరిగి ప్రయత్నం చేశాను. బ్రిటిష్ వాళ్లు మన కోహినూరు డైమెండ్‌ను తీసుకుపోయినా.. ఇక్కడ ఇంగ్లీష్ వదిలి వెళ్లారు. నేను అమెరికా నుంచి తిరిగి రాగానే అనేక ఇంజనీరింగ్ కాలేజ్‌లు ప్రారంభించి ఐటీ ఎడ్యూకేషన్‌ను పెంచాను. ఇప్పుడు హైదరాబాద్ ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలకు వేదికగా మారింది. మేము గర్వంగా చెబుతున్నాం మేము మీదేశానికి సేవ చేస్తున్నాం అంటూ అమెరికన్ కాన్సులెట్ జనరల్‌తో చెప్పారు. గతంలో ఎక్కువ ఫోన్ బిల్లు వస్తుందని నేను లోకేష్‌కు అమెరికా కూడా ఫోన్ చేయలేకపోయాను. దీంతో ఇతర దేశాల్లో పరిణామాలు చూశాను... సెల్‌ఫోన్ తేవాలని చెప్పాను. అయితే అప్పట్లో పేదరికం గురించి మాట్లాడేవారు...సెల్‌ఫోన్ ఎలా అన్నారు. ఇప్పుడు భర్త లేకుండా భార్య, భార్య లేకుండా భర్త జీవించగలుగుతున్నారు. అయితే వీరిద్దరూ సెల్ లేకుండా ఉండలేకపోతున్నారు' అంటూ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఇప్పుడు తెలంగాణా రాష్ట్ర ఆదాయంలో 75 శాతం రెవెన్యూ హైదరాబాద్ నుంచే వస్తోంది.. ఐటీ సెక్టార్ తో పాటు వేర్వేరు రంగాల్లో తెలుగు వారే కీలకంగా ఉన్నారని తెలిపారు. కేవలం ఈ 25 ఏళ్లలోనే ఈ మార్పులన్నీ వచ్చాయి.. అమెరికాలో సిలికాన్ వ్యాలీ ఉంటే అమరావతిలో క్వాంటం వ్యాలీ ఉండాలన్న లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మానవాళి జీవితంలో సాంకేతిక పరిజ్ఞానం మిళితం అయిపోయింది.. ఆర్థిక సంస్కరణలు, సాంకేతిక సంస్కరణలు భారత ముఖ చిత్రాన్ని మార్చేశాయి.. అందులో నేను కూడా కీలక భాగస్వామిని కావటం నా అదృష్టం.. గతంలో లైటెనింగ్ కాల్ చేయాలన్నా 7 రోజులు పట్టేది.. అలాంటి సవాళ్లన్నీ దాటుకుని ఆధునిక సాంకేతిక యుగంలోకి అడుగుపెట్టాం.. ఇప్పుడు మొబైల్ ఫోన్ మన జీవితాల్లో ముఖ్యమైన భాగస్వామిగా మారిందన్నారు.యంగ్ ఇండియా మన దేశానికి ఉన్న అతిపెద్ద అడ్వాంటేజ్.. క్వాంటం వ్యాలీ డీప్ టెక్నాలజీ ఇప్పుడు సరికొత్త విప్లవం.. డీప్ టెక్నాలజీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో ఏపీకి కొన్ని సానుకూలతలు ఉన్నాయి. ఏపీలో స్పేస్ సిటీ, స్పేస్ టెక్నాలజీ, డిఫెన్స్, ఏరో స్పేస్ టెక్నాలజీలో చాలా అవకాశాలు ఉన్నాయి.. ఎలక్ట్రానిక్స్ రంగంలోనూ పుష్కలంగా ఉన్నాయి. డ్రోన్లు యుద్ధాలకు, పౌర సేవల కోసం ఉపయోగపడుతున్నాయి.. ప్రస్తుతం ఏపీలో ప్రభుత్వ సేవలను వాట్సప్ ద్వారా అందిస్తున్నాం.. ఆగస్టు 15 నుంచి వంద శాతం పౌరసేవలు వాట్సప్ ద్వారానే అందిస్తామని తెలిపారు. 2026 జనవరి 1 నుంచి అమరావతి క్వాంటం వ్యాలీ పార్క్ పనిచేయటం ప్రారంభం అవుతుంది.. ఒక ఎకోసిస్టం కూడా ఏర్పాటు అవుతుంది. వంద యూజ్ కేసెస్ కూడా పరీక్షిస్తాం.. ఇతర దేశాలతో పోలిస్తే ఏఐ వినియోగం భారత్ లోనే ఎక్కువ ఉంటుంది.. డేటా లేక్ పై ఏపీ ప్రస్తుతం పనిచేస్తోంది.

# పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో
# భారీ పేలుడు





కెమికల్ ఫ్యాక్టరీలో మంటలతో పాటు భారీగా విషవాయువులు విడుదలవడంతో పరిసర ప్రాంతాల్లో ఘాటైన వాసనలు వ్యాపించాయి. స్థానికులు ఉక్కిరిబిక్కిరవుతూ తమ ఇళ్లలోకి చెదురుమదురుగా చేరుకున్నారు. అప్రమత్తమైన అధికారులు సంఘటనా స్థలానికి ఎవరూ రావొద్దని హెచ్చరించారు. ఈ పేలుడు ఘటన రాష్ట్రాన్ని దిగ్భ్రాం÷-రతికి గురిచేసింది. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా అన్నదానిపై విచారణ కొనసాగుతోంది. శిథిలాల తొలగింపు తర్వాత అసలు ప్రమాద స్థాయి ఎంత పెద్దదో అర్థం కానుంది. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. పరిశ్రమ లోపల మరికొందరు చిక్కుకున్నట్లు సమాచారం. కార్మికుల్లో పలువురు ఫోన్లు పనిచేయకపోవడంతో వారి కుటుంబసభ్యుల్లో ఆందోళన నెలకొంది. చికిత్స పొందుతున్న వారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పరిశీలించారు. సహాయక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశ్రమ నుంచి ఘాటైన వాసనలు వెలువడుతున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రియాక్టర్ పేలడంతో ఈ ప్రమాదం జరిగి పరిశ్రమలో మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. ఈ ప్రమాదంతో స్థానికులు, కార్మికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. వారిని అక్కడి నుంచి దూరంగా పంపించివేసారు. పోలీసులకు సమాచారం తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులతో పాటు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు

సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సంఘటన స్థలానికి పఠాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మల్టీజోన్ టు ఐజీ సత్యనారాయణ, ఎస్పీ పరితోష్ పంకజ్ చేరుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రారంభించి అర్హులకు ఇవ్వాలి



- బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.01) జనసముద్రం న్యూస్ బీబీనగర్:-**
రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వెంటనే ప్రారంభించి అర్హులైన వారందరికీ ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు.సందర్భంగా జక్కినగేష్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీల నిరుద్యోగి యువతకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉండడానికి రాజీవ్ యువ వికాస్ పథకం తీసుకొస్తున్నామని అని ప్రకటించారు.జూన్ 02 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున నిరుద్యోగులకు పథకం ద్వారా నిధులు కేటాయిస్తామని ప్రకటించింది కానీ,ఇంతవరకు మళ్లీ ఈ పథకం గురించి ఎటువంటి ముందడుగు లేదని విమర్శించారు.నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేసి ఆదుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని,నేటికీ కూడా అమలు కాలేదని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని వికసింపజేయాలని అన్నారు.రాష్ట్రంలో 16 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగాలు లేక స్వయం ఉపాధి కోసం బ్యాంకు రుణాలు ఇవ్వక,అనేకమంది అప్పులపాలై ప్రాణాలు తీసుకుంటున్నారు.యువత తమ కాళ్ళ మీద నిలబడే విధంగా అడుగులు వేయాలని,నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ద్వారా వారికి ఆర్థిక సహాయం,రాయితీ ద్వారా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు.రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సూచించారు.

# గుంతలు పడ్డ సీసీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ప్రమాదాలకు గురికాకుండా ప్రజల ప్రాణాలను కాపాడాలి



- సిపిఎం డిమాండ్

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.01) జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి:-**
గుంతలు పడ్డ సీసీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ప్రమాదాలకు గురికాకుండా ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం రోజున భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయపల్లి గ్రామంలోని అంకం ఎల్లయ్య ఇంటి నుండి గువ్వలేటి చౌరస్తా వరకు గుంతలు పడ్డ సీసీ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శికి మెమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ ఈ రోడ్డు వెంట అనేక మంది విద్యార్థులు స్కూలుకు పోయి వస్తారని,ఎస్సీ వాడ,కమలానగర్ కాలిని వాసులు మరియు రంగనాయక స్వామి దేవాలయం మైనార్టీలకు సంబంధించిన మజీద్ తో పాటు అనేకమంది రైతులు,వృత్తిదారులు నిత్యము వందలాదిమంది రాకపోకలను కొనసాగిస్తారని అన్నారు.ఈ రోడ్డు వెంబడి అధిక లోడుతో వందలాది లారీలు రాక పోకలవల్ల సీసీ రోడ్డు మొత్తం ధ్వంసమై కంకర తేలి గుంతలు పడి ప్రయాణికులు అనేక సందర్భంలో ప్రమాదాల గురవుతున్నారని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గుంతలు పడ్డ సీసీ రోడ్డుకు మరమతులను తక్షణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని నర్సింహ కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ మాజీ కార్యదర్శి,మాజీ సర్పంచ్ గూడూరు అంజిరెడ్డి,సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి,సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు,గూడూరు బుచ్చిరెడ్డి,శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి,గ్రామ ప్రజలు కంజర్ల బిక్షపతి,కల్లేపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జులై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.




**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 1**
మహబూబాబాద్ జిల్లా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,కార్మికులకు తీవ్ర నష్టం కలిగించే 4లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జులై 9న జరుగు సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని కోరుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గల సిపిఐ ( ఎమ్మెల్ ) న్యూ డెమోక్రసీ కార్యాలయంలో సమ్మె పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా భారత కార్మిక సంఘాల సమాఖ్య( ఐ ఎఫ్ టు యు )రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కె . మదార్ మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న 44కార్మిక చట్టాలను 4లేబర్ కోడ్ లుగా సవరణ చేసి కార్మికుల హక్కులను కాలరాసిందన్నారు. దేశంలో సంఘటిత, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు అంతంత మాత్రంగా ఉన్న హక్కుల కు భంగం కలిగిస్తూ,కార్పొరేట్ శక్తులకు,పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరణ చేసిందన్నారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ,బడా వ్యాపార సంస్థల అనుకూల విధానాలతో పాలన కొనసాగిస్తుందని అన్నారు కేంద్ర బడ్జెట్ లో విద్యా,వైద్యం,ఉపాధి హామీ లాంటి సమాజిక సంక్షేమాలకు నిధులు తగ్గించింది.నిత్యావసర వస్తువులపై అధిక పన్నులు విధిస్తూ పేద ప్రజలపై పెను భారాలు మోపింది. లాభాలలో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతుందన్నారు. కేంద్రంలో అధికారం ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న అన్ని రంగాల కార్మికుల కి భద్రతతో కూడిన చట్టాలు చేయాలని డిమాండ్ చేస్తు జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఇంకా ఈకార్యక్రమంలో నాయకులు కె .భాస్కర్ రెడ్డి, జాతోత్ బిక్షపతి, సట్ల యాకయ్య, వీరన్న సాయబ్ హుస్సేన్, అరుణోదయ కన్వీనర్ బద్దుల పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పీర్ల పండుగ సంబరాలు....





- బంచరాయితండ లో అంబరానంటిన పీరీలు...

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 1**
మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లోని బంచరాయితండ గ్రామం లో సోమవారం ఘనంగా పీరిల్ల పండగ సంబరాలు జరుపుకున్నారు. కుల మాతాలకతీతంగా జరిగే పీర్ల మొహరం పండుగను ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా బానోత్ బాలు మరియు భక్తులు మాట్లాడుతూ శత్రువులతో పోరాడి ప్రాణాలు అర్పించిన ముస్లిం వీరుల త్యాగానికి ప్రతీకగా మొహరం పండుగను జరుపుకుంటున్నారు. 9 రోజులపాటు నిర్వహించే ఈ పండుగలో ప్రతిరోజు ఊదుపోగలు డప్పుమోతలతో చర్ల కోలలతో దులో దులా అంటూ పీరిలను ఊరేగింపు చేస్తారన్నారు. ముఖ్యంగా లాల్ సాహెబ్, రణ హుస్సేన్ పీరీలను అమితంగా ఆరాధిస్తారన్నారు. చావుడి నుండి పీరీలను బయటకు తీసినప్పుడు ముందుగా లాల్ సహేబ్ పీరు ను కొబ్బరికాయ కొట్టి బయటికి తీస్తారు. ఆ తరువాత రణ హుస్సేన్ పీరీలను మేకపోతులు, గొర్రెపోతులను, బలి ఇచ్చిన తరువాత రణ హుస్సేన్ పీర్ను ఎత్తుకొని బలి ఇచ్చిన రక్తంలో దునికి చావడి ముందు ఉన్న అగ్నిగుండంలో పీరీలను ఎత్తుకొని డప్పుల మోతల నడుమ గుండం లోనికి దునుకుతారు. గుండంలో దొరికిన ఆ తరువాత గుండం చుట్టూ దూల ఆటలు ఆడి గ్రామాలలోకి తిప్పుతారు. ఈ యొక్క కార్యక్రమంలో శ్రీకాంత్, భీముడు, శ్రీను, లాలు, అశోక్, ఉదయ్, గణేష్, శేఖర్, వినోద్, సుధాకర్, నరేష్, పూర్ణ, భాస్కర్, సుక్య, బిచ్య సాదు, తదితరులు పాల్గొన్నారు.

# సారాయి అమ్మకం దారునికి 30,000/- జరిమానా




**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 1**
మహబూబాబాద్ స్టేషన్ పరిధిలోని డోర్నకల్ మండలం టేకులతండాకు చెందినటువంటి, మాలోత్ బాబు గతంలో సారాయి తయారు చేసి రవాణా చేస్తూ పట్టు పడగా, అతనిపై కేసు నమోదు చేసి డోర్నకల్ తాహసిల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగింది. అతడు మరల సారాయి తో పట్టు పడగా అతడి పై కేసు నమోదు చేసి తాహసిల్దార్ ముందు హాజరు పరచగా , తాహసిల్దార్ అతనికి Rs.30 వేల రూపాయల జరిమానా విధించడం జరిగింది. అట్టి జరిమానాను అతడు చెల్లించడం జరిగింది.

# నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు



**జగిత్యాల జూన్ జన సముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్**
జగిత్యాల పట్టణ వివేకానంద మినీ స్టేడియంలో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన కార్యవర్గానికి శు భాకాంక్షలు తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అనంతరం కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం, వివేకానంద మినీ స్టేడియం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నేరెళ్ల వెంకన్న ,ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోడేటి లచ్చయ్య, సహాయ కార్యదర్శి మహేందర్ రావు, కోశాధికారి ఆనంతుల విటలయ్య డైరెక్టర్లు తోగిటి శ్రీనివాస్, బుర్ర చంద్రశేఖర్, చికోటి శ్రీనివాస్, చోటపెల్లి నారాయణ, జోగ మల్లేశం,ముస్కె శ్రీనివాస్,ధరూర్ క్యాంప్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర రావు,తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టు లను భర్తీ చేయాలి



**జగిత్యాల జూన్ జన సముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్**
రిజర్వేషన్ అభ్యర్థులు లేక ఖాళీగా ఉన్న ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టులను క్యారీ ఫార్వర్డ్ చేయకుండా వెంటనే భర్తీ చేయాలని పిఆర్టియుటీ ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినపల్లి ఆనంద్ రావు అన్నారు.మహమ్మద్ జూల్ పికర్అలీ ఎస్జిటి ఎంపీపీఎస్ పొలస ఉర్దూ మీడియం పదవి విరమణ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పోస్టులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం మహమ్మద్ జూల్ ఫికార్ అలీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామ్ సుందర్,అబ్దుల బేగ్,ఆత్మ చరణ్ రావు,తస్లీమా పాషా తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే



**జగిత్యాల జూన్ జన సముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్**
జగిత్యాల పట్టణ 35వ వార్డు లో 13 లక్షలతో సీసీ రోడ్డు,డ్రైనేజీ స్లాబ్ నిర్మాణ పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,అడువల లక్ష్మణ్,బాలే శంకర్, బొలుసాని పద్మావతి శ్రీనివాస్, సిరిసిల్ల శ్రీనివాస్,టివి సత్యం,ఉమాభారతి,టివి సూర్యం,ఎ ఓ శ్రీనివాస్,ఈఈ శ్రీనివాస్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు,పట్టణ నాయకులు,మున్సిపల్ సిబ్బంది,తదితరులు, పాల్గొన్నారు.

# అపరి శుభతతో గ్రామస్తులకు తీవ్ర ఇబ్బంది



**జన సముద్రం ప్రతి అక్షరం జనం న్యూస్ కోసం జన సముద్రం జూన్ 30**
క్రైమ్ రిపోర్టర్ కాజ పాషా సంగారెడ్డి జిల్లా హత్నూర మండల్ కాసాల గ్రామంలో అపరిశు భత సమస్య తివంగా నెల కొద్దిగా గ్రామానికి సమీపంలో ఉన్న దేవులపల్లి దగ్గర సుగుణ కంపెనీ నుండి వస్తున్న దురా వాసన వల్ల గ్రామస్తులు నిత్తం ఇబ్బందులు పడుతున్నారు గ్రామస్తులు అనేక స్థాలు కంపెనీ యాజమాన్యం ని మరియు అధికారులు కలిసి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్య లు తీసుకోలేదు దురవాసన కారణంగా పొల్యూషన్ బయటికి చిన్నపిల్లలు సహా ప్రతి ఒక్కరికి తీవ్రంగా ఎలా చెప్తే బాగు చెప్తే బాగుంటుందా అధికారులు ఏం పని చేస్తున్నాడు వాళ్లు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు గ్రామస్తులు చానా ఇబ్బందీ అవుతుంది అనాలో వాళ్ళు వస్తున్నాయి ఈసారి అయినా అధికారులు పట్టించుకోవాలని కోరుతున్నాము గ్రామస్తులు

# అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు గా సి.హెచ్. రజనీ నియామకం.



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**
భువనగిరి ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధి లో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరు గా సి. హెచ్. రజనీ నియామకం జరిగింది , శుక్రవారం ఆమె బాధ్యతలు చేపట్టారు. తన నియామకానికి సహకరించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలో నోటు పుస్తకాలు పంపిణీ



**జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం జులై 1 మెదక్ జిల్లా**
చిన్న శంకరంపేట మండలంలోని సంగాయిపల్లి ప్రభుత్వ పాఠశాలలో నోట్ పుస్తకాలను పంపిణీ చేసిన బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు అంబాజీపేట గ్రామానికి చెందిన బైండ్ల రాజకుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయి నోట్ పుస్తకాలు మాత్రం విద్యార్థులు కొనుకుంటున్నారు. వారికి ఆ భారం లేకుండా ఉండాలని ఈ కార్యక్రమం చేపట్టను. విద్యార్థులు అందరూ బాగా చదువుకొని అనుకున్న లక్ష్యాలకు చేరాలని సమాజంలో మీ గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మంచి ప్రవర్తన అలవర్చుకోవాలని తెలియజేశారు. ప్రధానోపాధ్యాయురాలు ప్రవీణ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం ఎంచుకున్నందుకు రాజ్ కుమార్ కు చైల్డ్ సురక్ష ఫౌండేషన్ కు విద్యార్థుల తల్లిదండ్రులనుండి పాఠశాల తరుపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# కొత్త పెన్షన్లు విడుదల చేయాలి

- సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించాలి
- మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 1**

మహాబూబాబాద్ జిల్లా లెనిన్ నగర్ ఇందిరా కాలనీ యాదవ నగర్ నరసింహ నగర్ శాఖ మహాసభల్లో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు లో గల లెనిన్ నగర్ ఇందిరా కాలనీ యాదవ నగర్ నరసింహనగర్ కాలనీల సిపిఐ శాఖ మహాసభలు బేతమల్ల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్



హయాంలో నిలిచిపోయిన నూతన పెన్షన్లను నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేసి ఆదుకోవాలని అన్నారు గత బిఆర్ఎస్ 2018 తర్వాత ఒక్క నూతన పెన్షన్ కూడా రాలేదన్నారు వితంతువులు వికలాంగులు వృద్ధులు పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ చూపి నూతన పెన్షన్లను విడుదల చేసి ఆదుకోవాలని పిలుపునిచ్చారు సంక్షేమ పథకాలన్నీ శివారు కాలనీల ప్రజలకు అందించాలని కోరారు నూతనంగా ఇందిరమ్మ ఇల్లు రాజీవ్ వికాసం రేషన్ కార్డులు పథకాలన్నింటినీ అర్హులందరికీ అందేలా చూడాలన్నారు నిత్యం ప్రజల కోసం ఉద్యమించే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ 14వ మహాసభ జూలై రెండున పేరాల కట్టయ్య ఫంక్షన్ హాల్ లో జరుగుతుందని వందలాదిగా తరలివచ్చి ఈ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు జూలై 5 6న కొరివి మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా మూడవ మహాసభలు జరగనున్నాయని ఈ మహాసభలకు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని ఐదవరోజు బహిరంగ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనవేని సాంబశివరావు హాజరవుతున్నారని అదేవిధంగా ఆరవ తేదీన ప్రతినిధుల సభకు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ రామచంద్రు నాయక్ హాజరవుతున్నారని ఈ మహాసభలన్నిటిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ మహాసభలలో పెరుగు కుమార్ దేశపల్లి నవీన్ 24వ వార్డు కన్వీనర్ చింతకుంట్ల వెంకన్న బేతమల్ల శ్రీనివాస్ మార్నేని మోహన్ రావు బిక్షపతి సమ్మెటరది ఆలేటి మహేష్, వల్లెం శ్రీకాంత్ జడల నటరాజ్ పులి యాకయ్య జన్ని లక్ష్మీనారాయణ రామ నర్సు తదితరులు పాల్గొన్నారు

## దశాబ్దాల కల సాకారం చేసిన ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపిన గ్రామ ప్రజలు

**జగిత్యాల జూన్ జన సముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని బోర్నపల్లి జగన్నాథ్ పూర్ గ్రామ ప్రజల దశాబ్దాల కల సాకారం 17 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు. నిధులు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ బోర్నపల్లి జగన్నాథ్ పూర్ వంతెన అతి ముఖ్యమైనది బోర్నపల్లి జగన్నాథ్ పూర్ వంతెన కోసం ముఖ్యమంత్రి,కేంద్ర మంత్రులను కలవడం జరిగింది. 18/12/24 తేదీ నాటికే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేయటం జరిగింది. 70 కోట్ల తో బోర్నపల్లి బెల్లల వంతెన





నిర్మాణం.. 4 కోట్ల తో జగన్నాద్ పూర్ లో చెక్ డ్యాం నిర్మాణం తో 1000 ఎకరాలు పంట సాగు జగన్నాథ్ పూర్ లో పాఠశాల అభివృద్ధి కి పూర్తిగా కృషి చేస్తా... 275 ఆర్టికల్ భాగంగా గిరిజన ఆదివాసి లకు నిధులు మంజూరు కోసం కృషి చేస్తున్నా.. జగన్నాథ్ పూర్ గ్రామంలో అసైన్డ్ ల్యాండ్ కు పట్టాల విషయంలో జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు కోల శ్రీనివాస్,పాదం రాజు ,బీర్సా కవిత,శ్రీనివాస్, గంగా రామ్, శంకర్, తులసి ,అనిల్, మహేదు,నారాయణ ,మండల నాయకులు రవీంద్రావు, కాటిపల్లి గంగారెడ్డి, ఏనుగు మల్లారెడ్డి ,మగ్రిపల్లి శ్రీనివాస్, గన్నేరాజిరెడ్డి ,అనుపురం శ్రీనివాస్,చంద్ర శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం మహోత్తర కార్యక్రమం
- మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూలై.01) జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మున్సిపల్ లోని ఎదులాబాద్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన చేసిన మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,బి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్,మున్సిపల్ కమిషనర్ బి.రాజేష్,హౌసింగ్ బోర్డు ఏఈ అల్లాజీ.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పేద మధ్య తరగతి ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నది ప్రజా పాలన ప్రభుత్వం ఆలోచనతో తెలంగాణ





రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పేదలకు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్ష రూపాయలు మంజూరు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం మహోతర కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గంలోని ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాబాద్ గ్రామంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ పలువురు నాయకులతో కలిసి శంకుస్థాపన చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదవ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల యాదవ్,కీసర గుట్ట డైరెక్టర్ లు అధ్యక్షులు సామల అమర్,సగ్గు అనిత,నాయకులు కందుల కుమార్,మాధవ రెడ్డి, బి.రాజేందర్, యుగేందర్, సహకార బ్యాంక్ డైరెక్టర్ ఉదయ్ రెడ్డి,మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి,రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు కొంతం అంజి రెడ్డి,డీసీసీ కార్యదర్శి ఆంజనేయులు,మొయినార్టీ అధ్యక్షుడు ఫరూక్,ఉపాధ్యక్షుడు నాగరాజు,ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్,మాజీ వార్డు సభ్యులు సల్లూరి నర్సింగ్ రావు,మాజీ వార్డు సభ్యులు వెంకట్ రమణ,అవుశాపూర్ మల్లేష్ యాదవ్,ఎన్ఎఫ్సి నగర్ మల్లేష్ యాదవ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి,అవుషాపూర్ గ్రామ అధ్యక్షుడు సల్మాన్, ఉపాధ్యక్షుడు రఫిక్,నాయకులు సత్తి రెడ్డి,సల్మాన్ రాజు వెంకట్ రెడ్డి,మేకల సునీల్ కుమార్,మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ గుడికి వంట పాత్ర బహూకరణ

**జనసముద్రం న్యూస్ జులై 1 వీణవంక**

కరీంనగర్ జిల్లా ,వీణవంక మండలం, మల్లారెడ్డిపల్లి గ్రామంలో గల పెద్దమ్మ గుడిలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇందుకుగాను దీనికి కావలసిన వంట పాత్ర 30 కిలోల గంజు 6500 /-రూపాయల విలువ గల దానిని మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బండారి రజిత-రవి పటేల్ మాజీ 4 వ వార్డ్ మెంబర్ బహుకరణ చేసినారు. అనంతరం అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ మేము అడగగానే ముందుకు వచ్చి వంట పాత్ర బహుకరించిన బండారి రజిత-రవి పటేల్ కి ధన్యవాదాలు తెలియజేస్తూ కృతజ్ఞత భావంతో శాలువాతో సన్మానించి అమ్మవారి చిత్రపటం, స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం అందజేసినారు. ఈ కార్యక్రమంలో అమ్మ



ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, సభ్యులు గంధం సుమన్, ఎం డి.షాబొద్దీన్, దూలం నర్సయ్య, కనకం శ్యాంసన్, ముద్దసాని కుమారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లలో జరిగిన అవినీతిని విచారించి పేదలకు నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలి

- అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి
- ఇందిరమ్మ కమిటీలను రద్దు చేసి ప్రభుత్వ అధికారుల చేత లబ్ధిదారులను నిర్ణయించాలి
- బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా,ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం
- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కి వినతి





**యాదాద్రి భువనగిరి జిల్లా (జూలై.01) జనసముద్రం న్యూస్**

భువనగిరి పట్టణంలోని 35 వార్డులలో ఇందిరమ్మ కమిటీ పేరుతో కమిటీ సభ్యులు అయిన కాంగ్రెస్ పార్టీ నాయకులు డబ్బులు వసూలు చేస్తూ,నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకుండా వారి కుటుంబ సభ్యులకు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మరియు వారికి నచ్చిన వారికి,డబ్బులు ఇచ్చిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తూ అక్రమాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులపై మరియు రేషన్ కార్డులు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్న నాయకులపై 3,4 రోజులు అవుతున్న ఈరోజు వరకు కూడా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోనందున మరియు ఇందిరమ్మ లబ్ధిదారులకు తక్కువ ధరకు సీకు మరియు ఉచిత ఇసుక ఇస్తామని మంత్రులు తెలియజేసి ఇక్కడ ఇందిరమ్మ ఇండ్లు మొదలైనప్పటికీ ఎక్కడ కూడా వారికి ఇవి అందడం లేదని వీటికి నిరసనగా సోమవారం రోజున భువనగిరి పట్టణంలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది.అనంతరం ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి,అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు జాయింట్ కలెక్టర్ కి ఇందిరమ్మ ఇండ్లలలో జరిగిన అవినీతిని విచారించి,పేద ప్రజలకు మరియు నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరగాలని,అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని,ఇందిరమ్మ కమిటీలను రద్దుచేసి ప్రభుత్వ అధికారుల చేత లబ్ధిదారుల నిర్ణయించాలని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి సభ్యులు బీరు మల్లయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ,నాయకులు నువ్వుల సత్యనారాయణ, అతికం లక్ష్మీనారాయణ గౌడ్,ఇట్టబోయిన గోపాల్,అందే శంకర్,కుశంగల రాజు, కడారి వినోద్, ఖాజా అజీముద్దీన్, దిడ్డికాడి భగత్, శ్రీనివాస్, కాజం,నెలకొండ శివకుమార్, సుభాష్, అంజద్ ,పెంట నితీష్, నాగారం సూరజ్, యాస సంతోష్, సైదులు, ఇస్మాయిల్, ముజీబ్, అమీర్, ఇండ్ల శ్రీను, శాగంటి నరసింహ, గుర్రాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవరకొండ ఆర్టీసీ డిపోలో ఏడుగురు ఉద్యోగుల పదవి విరమణ కార్యక్రమం

**జన సముద్రం దేవరకొండ జూలై 1**



దేవరకొండ ఆర్టీసీ డిపోలో ఏడుగురు ఉద్యోగుల పదవి విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది ఏడీసీలు ఉపేందర్, రవీందర్, కేశ్యానాయక్, కండక్టర్ లు కృష్ణ మోహన్,వి. ఎస్. రావు, హనుమంతు,బుచ్చయ్యలు పదవి విరమణ పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రీజినల్ మేనేజర్ జాన్ రెడ్డి హాజరై వారిని ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆర్టీసీ సంస్థలో ఇప్పటివరకు వారు అందించిన సేవలను కొనియాడారు ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని అన్నారు వారి శేష జీవితం నిండు ఆరోగ్యంతో సుఖంగా కొనసాగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు, అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎం ఎఫ్ కృష్ణయ్య ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## సొంత గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు ఎమ్మెల్యే భూమి పూజ

**జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం జులై 1 మెదక్ జిల్లా**

చిన్న శంకరంపేట మండలంలోని సొంత గ్రామమైన కొర్విపల్లిలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లు లెని ప్రతి పేదవారికి ఇల్లు ఇవ్వాలని మంచి ఉద్దేశంతో ఇందిరమ్మ ఇళ్ళను ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాల సత్యనారాయణ, రాజిరెడ్డి, జీవన్, రమేష్ గౌడ్, పుల్లారావు, రామచంద్రం, ఉదయ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అంత్యక్రియల్లో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జూలై 1**

నార్నూర్: నార్నూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో పున్నం జాదవ్ సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క వారి నివాసానికి వెళ్లి పార్థివదేహానికి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.పున్నం జాదవ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నార్నూర్ మండల అధ్యక్షులు లోకండే దేవరావ్,%ూు% సెల్ రాష్ట్ర కన్వీనర్ సునీల్ జాదవ్,గేడం గోపీచంద్,జబ్బర్ షైక్, ,పరమేశ్వర్,రవీందర్ యావరాజ్ తదితరులు పాల్గొన్నారు.





# 48వ వార్డులో రింగ్ పోల్స్,సోలార్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలనీ పిజిఆర్ఎస్ లో వినతి అందించిన గంకల కవిత అప్పారావు యాదవ్

- వార్డులో నూతన చేతి బోరు సదుపాయం కల్పించాలని కోరిన గంకల
- వార్డులో మౌళిక వసతులు కల్పనకు గంకల కవిత అప్పారావు యాదవ్ విశేష కృషి

**జనసముద్రం న్యూస్, కంచరపాలెం,, విశాఖపట్నం, జూలై1,**
జీవీఎంసీ 48వ వార్డులో మౌళిక వసతులు కల్పనకు సహకరించాలని 48 వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు యాదవ్ సోమవారంపిజిఆర్ఎస్ లో జీవీఎంసీ కమీషనర్ కేతన్ గార్గ్, జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాస్ రావు కు వినతి అందజేశారు. 48వ వార్డు అంతా కూడా కొండవాలు ప్రాంతం కావడం వీధి దీపాలు సరిగ్గా లేకపోవడం వలన చిల్లర దొంగతనాలు, ఆకతాయిల ఆగడాలు,విష సర్పాల సంచారం, రోడ్లపై మద్యం సేవించడం వంటివి జరుగుతూ ఉన్నాయని కొండ ప్రాంతంలో 20 రింగ్ పోల్స్, 50 సోలార్ విద్యుత్ దీపాలు కొండవాలు ప్రాంతంలో ఏర్పాటు చేయాలని కోరారు. జీవీఎంసీ వాటర్ సప్లై పొరుగు సేవల సిబ్బంది సమ్మెతో వాటర్ సప్లై నిలిచిపోయింది. 48వ వార్డు కొండవాలు ప్రాంతాలలో, మురికివాడలో నివసించే ప్రజలు నూటికి నూరు శాతం జీవీఎంసీ మునిసిపల్ వాటర్ పైనే ఆధారపడి ఉంటున్నారు. భవిష్యత్తులో ఎటువంటి విపత్కర పరిస్థితులు ఏర్పడిన మరియు ఇటువంటి సమ్మెలో ఏర్పడిన కొండవాలు ప్రాంత ప్రజలు,మురికివాడలో నివసించే ప్రజలు ఇబ్బందులు పడకుండా జీవీఎంసీ 48వ వార్డులో చేతి బోరు పంపులు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. జీవీఎంసీ 48వ వార్డు ఇందిరానగర్ -1లో రెండు,ఇందిరానగర్-2లో ఒకటి,ఇందిరానగర్-3లో ఒకటి, బాపూజీ నగర్ లో ఒకటి,రామకృష్ణ నగర్ లో ఒకటి, నీలకంఠ నగర్ లో ఒకటి, శివలింగపురంలో ఒకటి,పల్నాటి కాలనీలో ఒకటి, శ్రీనివాస్ నగర్ లో ఒకటి,జై భారత్ నగర్ లో ఒకటి చొప్పున 11 చేతి బోరు పంపులు ఏర్పాటు చేయాలని కోరారు.



# తాసిల్దారు వారు.. “ఇల్లు లేని వారికి ఇంటి స్థలాలు”..మంజూరు చేయండి

- ఓబులవారిపల్లి మండలంలో.. “పుట్టగొడుగుల పుట్టగొస్తున్న భూ కబ్జాదారులు..!
- కొర్లకుంట పంచాయతీ లో రెవెన్యూ సర్వేనెంబర్ 249/1 లో ఉన్న172 ఎకరాలు భూమిని పక్కనే ఉన్న కొర్లకుంట హరిజనవాడ వాసులకు కేటాయించాలి
- లేనిపక్షంలో పోరాటాలకు సిద్ధమవుతామని భారత కమ్యూనిస్టుపార్టీ సిపిఐ హెచ్చరిక చేస్తున్నాం..??

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ జూన్ 30 జనసముద్రం న్యూస్**
అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని ఓబులవారిపల్లి మండలం. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం తెలిపి తహసిల్దార్ యామిని రెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగినది ఈ కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఓబులవారిపల్లి మండల కార్యదర్శి చింతలపూరి నాగమ్మ. డి హెచ్ పి ఎస్ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి మోడీ శివయ్య హాజరు కావడం జరిగింది.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొర్లకుంట పంచాయతీలో ఎస్సీ. ఎస్టీ. బిసి. మైనారిటీ నిరుపేద అయినటువంటి 100 కుటుంబాల వారు భూమిలేని నిరుపేదలు ఉన్నారు వారికి గ్రామం పక్కనే కొర్లకుంట పంచాయతీ రెవెన్యూ సర్వేనెంబర్ 249/1 లో 172 ఎకరాల భూమి ఉన్నది సదురు భూమిని సర్వే చేసి గ్రామస్తులకు కేటాయించి జరగబోయే ఎనిమిదో విడత భూ పంపిణీ కార్యక్రమంలో పట్టాలు మంజూరు చేయాలని అన్నారు. గతంలో ఉన్న తాసిల్దార్లకు ఎన్నోసార్లు వినతి పత్రాలు అందజేసిన కూడా పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. అందువలన ఈరోజు ఓబులవారిపల్లి మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట గ్రామ ప్రజలతో నిరసన తెలిపి తాసిల్దార్ యమని రెడ్డి కి వినత పత్రం అందజేయడం జరిగినది తాసిల్దారు వారు స్పందించి వెంటనే సర్వే చేసి బౌండరీ ఏర్పాటు చేసి తొందర్లో భూమిని సబ్ డివిజన్ చేసి జరగబోయే భూ పంపిణీ కార్యక్రమం లో పట్టాల మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది అన్నారు అలా లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో భారీ ఎత్తున మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేసుకుంటున్నాము ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు సి వెంకటరెడ్డి.మహిళా సమాఖ్య నాయకులు పంపన నరసమ్మ. గ్రామస్తులు సి రాజేశ్వరమ్మ. సి వాణి. ఎస్ వెంకటమ్మ. శ్రీదేవి. చి లక్ష్మి. పి యాచలమ్మ. తదితరులు పాల్గొన్నారు



# ఏపీఆర్జేసీలో విద్యార్థితో కరెంటు పనులు నిర్వహణ

- పనులు చేపించిన ప్రిన్సిపల్ సరోజిని
- విద్యార్థికి ప్రమాదం జరిగితే ఎవరిది బాధ్యత అంటూ తల్లిదండ్రులు ఆవేదన
- ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలంటు పలువురు ఆగ్రహం వ్యక్తం

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి.**
విజయపురిసౌత్, జూలై 1: మాచర్ల మండలం నాగార్జునసాగర్ ఏపీఆర్జేసీలో విద్యార్థి సోనీత్ కుమార్ రెడ్డితో ప్రిన్సిపల్ సరోజిని కరెంటు హెల్పర్ పనులు చేపించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే గత సంవత్సరం ఇంటర్ పూర్తయిన విద్యార్థి సోనిత్ కుమార్ రెడ్డితో ప్రిన్సిపల్ కళాశాలలో విద్యకు బదులు కరెంటు పనులు నిర్వహించడం శోచనీయం. ఈ సంఘటనపై పలువురు తల్లిదండ్రులు, స్థానికులు, పలువురు విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కళాశాలలో కరెంటు మరమ్మత్తు పనులను కరెంటు హెల్పర్ తో చేపించాల్సి ఉండగా అందుకు భిన్నంగా విద్యార్థితో కరెంటు పనులు చేపించడంపై పలు అనుమానాలకు దారి తీసింది. ప్రమాదవశాత్తు విద్యార్థికి ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహించాలని తల్లిదండ్రులు వాపోతున్నారు. కరెంటు మరమ్మత్తు పనులను నిర్వహించేందుకు సదర్ ప్రిన్సిపల్ కరెంట్ హెల్పర్ ను నియమించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. తక్షణమే ఈ సంఘటనపై ఉన్నతాధికారులు కళాశాలను సందర్శించి క్షేత్రస్థాయి విచారణ జరపాలని పలువురు కోరుతున్నారు. విద్యార్థితో పనులు చేపించిన ప్రిన్సిపల్, సహకరించిన అధ్యాపకుల పై ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# గ్రామ కమిటీలు నిర్మించాలి ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ రాజేశ్వరరావు..

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు జులై:01**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో జరిగిన ఏమార్పి ఏస్ మీటింగ్లో జిల్లా అంతటా ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలు నిర్మించాలని జిల్లా ఇన్చార్జ్ బయ్యవరపు రాజేశ్వరరావు మాదిగ సూచించారు. అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో ఆదివారం రాత్రి ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్, ఇతర అనుబంధ సంఘాల నిర్మాణం గ్రామస్థాయి నుండి పటిష్ట పరిచే దిశగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ కమిటీలు నిర్మాణం చేసి ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాలను బలోపేతం చేయాలన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలు అలుపెరుగని సుదీర్ఘ పోరాటం చేసి వర్గీకరణ సాధించారని వర్గీకరణ ఫలాలను ప్రతి ఒక్కరు అందిపుచ్చుకోవాలన్నారు. జులై ఏడో తారీఖున ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని గ్రామాల్లో దండోరా దిమ్మలను ఏర్పాటు చేసి దండోరా జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆరోజు కార్యక్రమానికి గ్రామ ప్రజా ప్రతినిధులను, నాయకులను ఆహ్వానించి వారిని సత్కరించాలని చెప్పారు. సమానత్వంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గెడ్డం వినోద్ మాదిగ, సీనియర్ నాయకుడు కుందేటి వెంకటరమణ, నియోజకవర్గ ఇన్చార్జ్ దాసరి రవికుమార్, బుంగ రామారావు, ఎన్ చిన్న, అయినవిల్లి శేఖర్, డోకు బుర్ర సుబ్బారావు, నిర్మల కుమారి, చాపల సతీష్ కుమార్ ఇతర మండలాల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించిన కార్యదర్శి సుధాకర్

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూలై 1:**
ఒంటిమిట్ట బస్టాండులో చెన్నై-కడప హైవే రోడ్డులో ఇరువైపులా ఉన్న ఫుట్ పాత్ ఆక్రములను ఒంటిమిట్ట పంచాయతీ కార్యదర్శి సుధాకర్ సోమవారం తన సిబ్బందితో తొలగించారు ఫుట్ పాత్ ఆక్రమించిన ఫ్లెక్సీ బోర్డులను దుకాణాల సామాగ్రిని తొలగించి ట్రాక్టర్ లో తరలించారు సందర్భంగా కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ ఫుట్ పాత్ లను దుకాణదారులు ఆక్రమించడం ద్వారా పాదాచారులు నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు ఫుట్ పాత్ ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు



# సంతాన గోపాల జగన్నాథ స్వామి వారి శ్రీ నరసింహావతారము

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 1 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దత్తత దేవాలయం లక్ష్మీపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర మరియు గోపాల జగన్నాథ స్వామి వారి రథయాత్ర మహోత్సవం దశావతారాల్లో భాగంగా నాలుగవ రోజు సోమవారం నాడు శ్రీ నరసింహ అవతారము లో భక్తులకు దర్శనమిచ్చారు



# ద్వారకాతిరుమలలో ప్రముఖ సంగీత దర్శకులు సినీ ప్రొడ్యూసర్.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 1 ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.**
ద్వారకాతిరుమల లో తమ స్నేహితులు జాతీయస్థాయి రోయింగ్ క్రీడాకారుడు ఊదర్ల విజయ్ ,కే నాయుడు లను కలిసేందుకు వచ్చిన మ్యూజిక్ డైరెక్టర్ సాయి కార్తీక్ ప్రొడ్యూసర్ పవన్ పలు సినిమాల కు మ్యూజిక్ డైరెక్టర్ గా పటాస్ ,అసుర ,రాజు గారి గది ,సుప్రీమ్ ,ద్వారక ఇలా అనేక సినిమాలకు మ్యూజిక్ డైరెక్టర్ గా చేశారు అని తమ స్నేహితులైన ఊదర్ల విజయ్ కే నాయుడు పేర్కొన్నారు అనంతరం వారి స్నేహితులను కలిసి ద్వారకా తిరుమలలో దర్శనం చేసుకున్నారు శ్రీ వెంకటేశ్వర స్వామి వారు మహిమ గలవారు ఏది కోరుకున్న జరుగుతుందని ఒక నమ్మకం అని. గ్రామ ప్రజలకు విజ్ఞప్తి, అనే ఒక మంచి సినిమా ను చిత్రీకరిస్తున్నారు అతి త్వరలో విడుదల చేయనున్నారు అని తెలిపారు



# మదనపల్లి-కదిరి జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం

- దొమ్మాన బావి వద్ద టెంపో ట్రావెలర్ ను ఢీ కొట్టి వెళ్లిపోయిన లారీ
- అక్కడి కక్కడే ముగ్గురు మృతి
- 12 మందికి తీవ్ర గాయాలు
- మృతులు అందరు కర్ణాటక భాగేపల్లికి చెందినవారు
- తిరుమల శ్రీవారి దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణం లో ఘటన





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జులై 1:-**
అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం లోని కురబలకోట మండలం, చెన్నామర్రి మిట్ట వద్ద సోమవారం ఉదయం టెంపో ట్రావెలర్ ను లారీ ఢీ కొట్టి వెళ్ళిపోయింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందగా మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు వారిని 108లో మదనపల్లికి తరలించి మెరుగైన వైద్యం అధింస్తున్నారు. కర్ణాటక, భాగేపల్లికి చెందిన కొందరు తిరుమల శ్రీ వారి దర్శనం అనంతరం టెంపోట్రావెలర్ లో తిరుగుపయనం లో మదనపల్లె వైపు నుంచి బాగేపల్లెకి వెళుతుండగా చిన్నమర్రి మిట్టవద్ద సోమవారం ఉదయం, లారీ ఢీకొట్టి ఘోర ప్రమాదం జరిగగింది. డి కొట్టిన లారీ కనీసం నిలపకుండా వెళ్ళిపోయింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు కర్ణాటక బాగేపల్లికి చెందిన మేఘర్స్17, చరణ్17, శ్రావణి28 ఉన్నారు. మరో 12 మందికి తీవ్రగాయాలయ్యాయి. ముదివేడు పోలీసులు పారారైనా లారీ కోసం వెతుకుతున్నారు.

# పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ వేణుబాబు.

- ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ షేక్ మదర్ సాహెబ్.

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి. జూలై 1.**
మాచర్ల నియోజకవర్గంలోని మాచర్ల మున్సిపాలిటీ నందు ది 30.06.2025 తారీఖున మున్సిపాలిటీ నందు శాశ్వత ఉద్యోగాలు చేస్తున్న చెరుకూరి అంజమ్మ, పోలేపల్లి ఏసమ్మ, గురవమ్మ సోమవారం నాడు పదవి విరమణ చేస్తున్న కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ చైర్మన్ హాజరయ్యి వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎర్రాకుల సిద్ధమ్మ ఇతర మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# మదనపల్లె: నాటుసారా రహిత గ్రామాలకు సహకరించండి

- జానసముద్ర మదనపల్లె: నాటుసారా రహిత గ్రామాలకు సహకరించండి

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జులై 1:-**
మదనపల్లె నియోజకవర్గంలోని నాలుగు గ్రామాలను నాటుసారా రహిత గ్రామాలుగా ఎక్సైజ్ అధికారులు ప్రకటించారు. ఆదివారం ఎక్సైజ్ సీఐ భీమలింగ ఆధ్వర్యంలో మదనపల్లె మండలంలోని మూడు గ్రామాలు, రామసముద్రం మండలంలోని ఒక గ్రామంలో గ్రామసభలు నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవోదయం -2 పథకం పై విస్తృతంగా ప్రచారం నిర్వహించి ఆ గ్రామాల్లో ప్రజలు నాటుసారా జోలికి వెళ్లకుండా ఇతర జీవనాధారాలు కల్పించామన్నారు.



# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

- సమాజాభివృద్ధికి ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిది
- అన్ని రంగాల కంటే అత్యుత్తమైనది ఉపాధ్యాయ రంగం





**బుక్క పట్నం,జన సముద్రం న్యూస్, జూన్ 01:-** ప్రతి ఉద్యోగికి జీవితం లో పదవీ విరమణ తప్పనిసరి అని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలం కృష్ణాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న జి సూర్యనారాయణ పదవీ విరమణ కార్యక్రమానికి సోమవారం మాజీ మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.జీవితంలో ప్రతి ఉద్యోగికి 60 ఏళ్ల తర్వాత పదవీ విరమణ తప్పనిసరి అన్నారు.అన్ని రంగాల కంటే అత్యుత్తమైన వృత్తి లో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవ ప్రధానమైనదన్నారు. సమాజాభివృద్ధికి ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదన్నారు.ప్రతి ఒక్కరు కష్టపడి పని చేస్తే రంగంలో నైనా రాణించవచ్చని పేర్కొన్నారు.పట్టుదల లక్ష్యం కృషి ఉంటే ఏదైనా సాధ్యమన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు మానవతా విలువలు పెంపొందించాలని కోరారు.నేటి సమాజంలో మనుషుల మధ్య ఉన్న ఆప్యాయతలు మమకారాలు పూర్తిగా తగ్గిపోయాయని వాటిని నిర్మూలనకు ఉపాధ్యాయులు తగిన పాత్ర పోషించాలని సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నీతి కథలు,పురాతనమైన కథల్లో భాగవతం,రామాయణం,భారతం,పెద్ద బాలశిక్ష వంటి వాటిలో ఉన్న నీతి కథల సారాంశాలను విద్యార్థులకు బోధించాలని తెలిపారు. విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంచడమే కాకుండా వారి జీవిత నడవడిక,ప్రవర్తన,మాట తీరులో చాల మంచి వ్యక్తులుగా తీర్చిదిద్దాలని కోరారు.ఈరోజు పదవి విరమణ పొందిన సూర్యనారాయణ జీవితం లో సుమారు 42 సంవత్సరాలు పాటు ఉపాధ్యాయ వృత్తిలో గడిపారని ఆయన విద్యార్థులకు చేసిన సేవ ఎనలేనిదని అన్నారు. సూర్యనారాయణ ఉపాధ్యాయ వృత్తిలో విజయం సాధించడానికి ముఖ్య కారణం ఆయన సతీమణి పద్మావతి కృషి తోనే సాధ్యమైందని అందుకు ఆ కుటుంబానికి ప్రత్యేక అభిందనలు తెలిపారు. సూర్యనారాయణ జీవితంలో ఎంతో ఆరోగ్యంగా కుటుంబ సభ్యులతో ఆనంద జీవితం గడపాలని కోరుకున్నట్లు మాజీ మంత్రి తెలిపారు.అనంతరం సూర్యనారాయణ ఆయన సతీమణి పద్మావతి వారి పిల్లలు మౌనిక అశ్విని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రత్యేక శాలువాతో సన్మానించారు. అనంతరం మారాల గ్రామంలో ఇటీవల మృతి చెందిన హరి ప్రసాద్ భార్య అరుణాదేవి కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించి కొంత ఆర్థిక సహాయం అందజేశారు. మారాల లో నారాయణప్ప కుమారుడు భాస్కర్ ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ రఘునాథ్ రెడ్డి పరామర్శించారు.అన్ని విధాలుగా అండగా ఉంటామని వారికి ధైర్యం చెప్పి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అదేవిధంగా టిడిపి సీనియర్ నాయకుడు చెన్నప్ప అనారోగ్యానికి గురై మంచంపై విశ్రాంతి తీసుకుంటున్న ఆ కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బుక్క పట్నం మండల కన్వీనర్ మల్లి రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు అప్ప స్వామి నాయుడు గంగాధర్ నారాయణస్వామి స్కూల్ కమిటీ చైర్మన్ రాధమ్మ, రిటైర్డ్ హెచ్ఎం లక్ష్మణ్ ఎంఈఓ గోపాల్ నాయక్ , లక్ష్మీనారాయణ,హుస్సేన్ , తిప్పయ్య,దోన తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# కేబుల్ వైరు దొంగలను పట్టుకున్న వెల్దుర్తి ఎస్ఐ మరియు స్టేషన్ సిబ్బంది





**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి , జూలై 1** వివిధ గ్రామాల్లో, పొలాల్లో ఎవరు లేని సమయాల్లో, అర్ధరాత్రి సమయంలో ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్ ఆ పై భాగం తొలగించి అందులో గల రాగి వైరును మరియు కేబుల్ వైరును దొంగిలించిన నేరస్తులను పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని శిరిగిరిపాడు చెక్ పోస్టు వద్ద ఉండగా వెల్దుర్తి ఎస్ ఐ సమందర్ వలి తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకున్నారు. సదరు దొంగలు మధ్యవర్తుల సమక్షంలో వెల్లడించిన వివరాలు ఏమనగా ... (1). వెల్దుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో పదమూడు ట్రాన్స్ ఫార్మర్స్. (2). మాచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక ట్రాన్స్ఫార్మర్. (3). మాచర్ల రూరల్ స్టేషన్ పరిధిలో ఏడు ట్రాన్స్ ఫార్మర్ లు. (4). దుర్గి పోలీస్ స్టేషన్ పరిధిలో 17 ట్రాన్స్ ఫార్మర్స్. (5). కారంపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు ట్రాన్స్ఫార్మర్స్. (6). నాగార్జునసాగర్ స్టేషన్ పరిధిలో 15 ట్రాన్స్ ఫార్మర్స్. (7) పుల్లలు చెరువు స్టేషన్ పరిధిలో ఏడు ట్రాన్స్ ఫార్మర్స్. (8). ఎర్రగొండపాలెం స్టేషన్ పరిధిలో 3 ట్రాన్స్ ఫార్మర్స్ దొంగిలించినట్లు ఒప్పుకున్నారు. మొత్తం వీరిపై 10కేసులు నమోదయ్యాయి. రాగి వైరు మొత్తం 305 కేజీలు, దాని విలువ 2,69,620 రూ.లు విలువ ఉంటుంది, కేబుల్ వైరు సుమారు 200మీటర్లు ఉండి, దాని విలువ సుమారు 50,000/- ఉంటుందన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)

# ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి..

- పోలీసు అధికారులను ఆదేశించిన, జిల్లా ఎస్పీ .వి.విద్యాసాగర్ నాయుడు



**రాయచోటి జనసముద్రం న్యూస్ జూలై 1** అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం కార్యక్రమం నిర్వహించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ.శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు సోమవారం ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులకు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్ లైన్ మోసం, ప్రేమపేరుతో మోసం, ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు.

# ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయండి

- రాయచోటి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులతో గేట్ మీటింగ్... అనంతరం ప్లీనరీ కరపత్రాలను విడుదల



**రాయచోటి జనసముద్రం న్యూస్ జూలై 1** పెండింగ్ లో వున్నా ఫీజు రియంబెర్స్ మెంట్, స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి... ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాల ఫీజుల దోపిడీ పై చర్యలు తీసుకోవాలి... ఆర్ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలకు పిలుపు... RSF రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్ రెవల్యూషనరీ స్టూడెంట్ ఫోరమ్ (ఆర్ఎస్ఎఫ్) రాష్ట్ర ప్లీనర్ సమావేశాలు ఆగష్టు 23,24 తేదీలలో కడపలో జరుగుతున్నాయని జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలని ఏమాత్రం పాటించకుండా కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజులు, డొనేషన్ లు, అడ్మిషన్స్ ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్ అంటూ కొట్లాది రూపాయల వ్యాపారం శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలు చేస్తున్నాయని, విద్యార్థుల తల్లిదండ్రులకు ఫీజుల పేరుతో భారీ దోపిడీ చేస్తున్నాయానారు. దీనిపై ఆర్ ఎస్ ఎఫ్ పోరాటబాట పెట్టానుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలకు, జూనియర్ కాలేజీ లు, పోలిటెక్నిక్, డిగ్రీ కాలేజీ లకు నిధులు కేటాయించాలని, ఖాళీగా వున్నా పోస్టులని భర్తీ చేయాలనీ, సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కటించాలని, ప్రధానంగా యూనివర్సిటీ లల్లో అధ్యాపక పోస్టులను భర్తీ చేసి వర్సిటీ లల్లో పరిశోధనలను పెంచే విధంగా రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీ లకు నిధులు కేటాయించాలి ఆర్ఎస్ఎఫ్ డిమాండ్ చేస్తుందన్నారు... రాష్ట్రంలోని ప్రభుత్వ విద్య పరిరక్షణ ద్యేయంగా ఆర్ఎస్ఎఫ్ కీలకంగా ఉద్యమించేందుకు ఆగష్టు 23,24 వ తేదీలో జరగబోయే రాష్ట్ర ప్లీనరీ సమావేశాలలో కార్యక్రమాల సమీక్షించుకొని భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో RSF నాయకులు అశ్రఫ్, బాదుల్లా, కళ్యాణ్, ఫైజాన్, కార్తీక్,శివ తదితరులు పాల్గొన్నారు

# పంట కాలవ డ్రాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే..



**జనసముద్రం న్యూస్ పామర్రు ప్రతినిధి. జులై.01.** తోట్లవల్లూరు మండలం కుమ్మమూరు గ్రామం బందరు కాల్వ నుండి కుమ్మమూరు కాల్వ వరకు డ్రాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా వారితోపాటు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు - "ఇంటింటికి టీడీపీ"పై సమీక్ష





- గ్రామ, మండల స్థాయి టీడీపీ నాయకులకు దిశానిర్దేశం చేసిన నేతలు

**రాయచోటి, జనసముద్రం న్యూస్ జూలై 1** రాయచోటి టీడీపీ కార్యాలయంలో "ఇంటింటికి టీడీపీ" కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించబడింది. గ్రామ, మండల స్థాయి టీడీపీ నాయకులు ఈ సమావేశంలో పాల్గొని, కార్యక్రమాన్ని ప్రభావవంతంగా అమలు చేయాల్సిన తీరును చర్చించారు. సంవత్సర కాలంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో చేసిన అభివృద్ధి, సంక్షేమం పై అదేవిధంగా ప్రజలలో పార్టీ విధానాలు, అభిప్రాయాలను పరిచయం చేయాలని నాయకులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల నుంచి ప్రధానమైన టిడిపి కార్యకర్తలు నాయకులు, టిడిపి రథసారథులు, పాల్గొన్నారు

# కాలవ పూడికలు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే..



**జన సముద్రం న్యూస్ పామర్రు ప్రతినిధి. జూలై.01.** పమిడిముక్కల మండలం ఫతేలంక గ్రామం బందరు కాలువ పూడికలు పనులను పరిశీలించిన పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా వారితోపాటు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహేష్ పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి యువ నాయకులు మౌర్య రెడ్డి



**రాయచోటి, జనసముద్రం న్యూస్ జూలై 1** రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో టిడిపి యువ నాయకుడు మౌర్య రెడ్డి ఆధ్వర్యంలో గాలివీడుకు చెందిన మండిపల్లి అభిమాని మహేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.....

# నీలకంఠరావుపేట ప్రజలు,రైతులతో మమేకమైన శ్రీకాంత్ రెడ్డి.

- పలువురి వైఎస్ఆర్ సిపి అభిమాన కుటుంభాల పరామర్శ..



**రామాపురం జనసముద్రం న్యూస్ జులై 1** రామాపురంమండలం నీలకంఠరావుపేట ప్రజలు, రైతులతో సోమవారం వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి మమేకమయ్యారు.వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలను పేరుపేరునా ఆప్యాయంగా శ్రీకాంత్ రెడ్డి పలకరించి,వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా తీవ్ర త్రాగునీటి ఎద్దడి నెలకొనిఉందని మహిళలు, ప్రజలు దృష్టికి తీసుకు రావడం తో సొంత డబ్బులతో బోరు వేయిస్తానని శ్రీకాంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన ఖాజా హుసేన్, అనారోగ్యంతో బాధపడుతున్న అబ్దుల్ హుసేన్, మెకానిక్ దర్బార్ లను శ్రీకాంత్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్తితులడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా ఎలిమెంటరీ స్కూల్లో గ్లాసులు ప్లేట్లు పంపిణీ చేశారు..





**జన సముద్రం న్యూస్ పామర్రు ప్రతినిధి. జులై.01.** పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పుట్టినరోజు సందర్భంగా శని,ఆదివారం సెలవు కారణంగా ఈరోజు కొసరాజు వెంకటేశ్వర రావు కురుమద్దాలి గ్రామంలో ఎంపీ యూపీ స్కూల్ కి 20,000/- రూ విలువ గల మిక్సీ మరియు విద్యార్థులకు స్టీల్ ప్లేట్స్, గ్లాస్లు విరాళము ఇచ్చినారు.

# ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

జనసముద్రం దేవరకొండ జులై 1

కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ
ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ మండలంలోని గన్యా నాయక్ తండా గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి పాల్గొన్న దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వర్యులు ఎ.రేవంత్ రెడ్డి 5 లక్షల రూపాయల నిధులతో ఇందిరమ్మ మంజూరు చేస్తున్నారన్నారు
అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు గత ప్రభుత్వం ఏ ఒక్కరికి కూడా ఇండ్లు మంజూరు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వంరాగానే అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందన్నారు పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన రేషన్ కార్డులను మన ప్రజా ప్రభుత్వం అధికారంలోని వచ్చాక మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన అనే కార్యక్రమంతో పేద ప్రజలకు



న్యాయం చేస్తున్నామని తెలిపారు గత బిఆర్ఎస్ పార్టీ పేద ప్రజలను మోసం చేస్తూ సంక్షేమం విషయంలో ప్రజలను నట్టేట ముంచారని విమర్శించారు. అలాగే పది ఏండ్లు రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు కాంగ్రెస్ సర్కార్ మేలు చేస్తోందని అన్నారు రేషన్ కార్డు ద్వారా పంపిణీ చేసే సన్నబియ్యం చాలా పేద కుటుంబాలు ఆధారపడి ఉంటాయని వారికి తీవ్రఅన్యాయంచేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది అని స్పష్టం చేశారు రేషన్ కార్డు ఉన్న ప్రతి వారికి సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అని గుర్తు చేశారు అలాగే మూడు నెలల సన్న బియ్యం ఒకేసారి అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు
రేవంత్ రెడ్డి సర్కార్ విద్యా మరియు వైద్యంపై చిత్తశు



ద్ధితో పని చేస్తుందని అలాగే 5 లక్షలు ఉన్న ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షలకు పెంచి పేద ప్రజల వైద్యానికి తోడ్పాటును అందిస్తున్నామని తెలిపారు కాంగ్రెస్ సర్కార్ రైతన్నలకు వెన్నంటే ఉందని రైతు భరోసా ద్వారా రైతన్నల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేయడం జరిగిందని రైతు మొఖంలో చిరునవ్వు చూడటమే మా ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీలు మాజీ ఎంపీపీలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు మాజీకో ఆప్షన్ సభ్యులు ఎన్ ఎస్ యు ఐ నాయకులుకార్యకర్తలు,గ్రామనాయకులు తదితరులు పాల్గొన్నారు

# పాలడుగు సహస్ర పుట్టినరోజు సందర్భంగా 150 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం: శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో

జనసముద్రంన్యూస్, జూలై 1:

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవా అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో సోమవారం దాతలు పాలడుగు సహస్ర పుట్టినరోజు సందర్భంగా 150 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం జరిగింది.
ఈ భోజనాలకు సహకరించిన వారు పాలడుగు శ్రీనివాసరావు ధర్మపత్ని సాయి వాణి కుటుంబ సభ్యులు, సహకారం అందించారు. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్నప్రసాద కమిటీ ఫౌండర్:



భవిరిశెట్టి రామారావు, కొండపల్లి శ్రీనివాసరావు, అన్న ప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి,



మద్దు హైమావతి, చింతల శారద, చింత రేణుక, ఊటుకూరి వెంకాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను కాపాడుకునే బాధ్యత ఉపాధ్యాయులదే



జనసముద్రంన్యూస్, జూలై 1: చందంపేట్

చందర్ నాయక్ పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ చందంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో మండల విద్యాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూ నేడు పదవి విరమణ పొందుతున్న శ్రీ కరంటోతు చందర్ నాయక్ లక్ష్మీ పదవి విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ ఒక భాగం అని అన్నారు



విధి నిర్వహణలో చేసిన మంచి పనులు చిరస్థాయిగా ఉంటాయని అన్నారు
చిన్న వయసు నుండి చదువుకొని ఉద్యోగం సంపాదించి 42 సంవత్సరాలు వయస్సు వరకు ఉద్యోగం చేసి అలసిపోయిన ఉద్యోగులకు విశ్రాంతి తీసుకునే సమయం ఇది అన్నారు. పదవి విరమణ పొందుతున్న చందర్ నాయక్ గారి దంపతులు ఆయు ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యములతో సుఖశాంతులతో మంచి ఆరోగ్యంతో నిండు నూరేళు జీవించాలని ఆకాంక్షించారు ఉన్నత పాఠశాలలో సుదీర్ఘంగా పనిచేసిన చందర్ క్రమశిక్షణకు కట్టుబడి, సమయపాలన పాటించి, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, విద్యార్థులను శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారు చేశారని ఈ సందర్భంగా అన్నారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు శ్రీ ఎ. రేవంత్ రెడ్డి విద్యను అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారు అని అన్నారు.
పి ఆర్ టి యు సంఘంలో ఉపాధ్యాయులకు చేదోడు వాదోడుగా పని చేసిన వ్యక్తి చందర్ నాయక్ అని అన్నారు అనంతరం ఎమ్మెల్యే చందర్ దంపతులను శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు
ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పిఎసిఎస్చైర్మన్లు,మాజీజడ్పీటీసీలు,మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు,యువజన కాంగ్రెస్ నాయకులు, పి ఆర్ టి యు నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఇండ్లులేనినిరుపేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా:-ఎమ్మార్వో కు వినతి

ఖానాపూర్ నియోజకవర్గ
జనసముద్రం న్యూస్ జూలై 1

ఇల్లు ఇళ్ల స్థలాలు లేని నీరు పేదలకు జన్నారం మండలం పొనకల్ పట్టణం లో సర్వే నంబర్ 71. 72. 73. జన్నారం గాంధీ నగర్ లోగల మూడు ఎకరాల ప్రభుత్వ భూమిలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలుఇవ్వాలని గ్రామీణ పేదల సంఘం మంచిర్యాల జిల్లా కార్యదర్శి దారేంగుల ఎల్లయ్య అన్నారు. అనంతరం సోమవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సోమవారం తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి ఎంపీడీవో ఉమర్ షరీఫ్ కు వినతి పత్రాన్ని అందజేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు



ఇందిరమ్మ ఇండ్లు దానితోపాటు జాన్నారంలోని కొత్తూరు పల్లె శివారంలో గల సాగు భూమిని గత ఎన్నో ఏళ్ల నుండి గిరిజన గిరిజనేతరులు సాగుచేస్తున్న పోడు భూములలో ఫారెస్ట్ అధికారులు బాంద్రి పేరిట గిరిజనులు సాగు చేస్తున్న భూములలోకందకాలు తవ్వుతూ గిరిజనగిరిజనే తరులను వెళ్లగొట్టే కుట్రలను ప్రయత్నిస్తున్నారు.



దీనిని తక్షణమే నిలిపివేసి గిరిజన గిరిజనేతరులకు పోడు హక్కు పత్రాలు కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర నాయకులు ఎ నుముల నరసయ్య. రాజమౌళి. బోడ కిషన్ మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు సంధ్య. ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు భీంరావు మృతి బాధాకరం:ఆత్రం సుగుణక్క

ఖానాపూర్ నియోజకవర్గ జనసముద్రం న్యూస్ జూలై 01

నార్నూర్: నార్నూర్ మండలం బలన్ పూర్ గ్రామానికి చెందిన కోవ భీంరావ్(టీచర్) ఇటీవల అనారోగ్యంతోమృతి చెందారు.
విషయం తెలుసుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క సోమవారం వారి నివాసానికి వెళ్లి భీంరావ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.భీంరావ్ ఆత్మకు శాంతిచేకూరాలనిప్రార్థించారు.అందరితోఆప్యాయం గా, మంచిగా మాట్లాడే ఒక మంచి ఉపాధ్యాయుడిని కోల్పోయామన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నార్నూర్ మండల అధ్యక్షులు లోకండే దేవరావ్,ఎస్టి సెల్రాష్ట్ర కన్వీనర్ సునీల్ జాదవ్,గేడం గోపీచంద్, జబ్బర్ షైక్, ,పరమేశ్వర్,రవీందర్ యావరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలు అందజేసిన కాంగ్రెస్ నాయకులు

జనసముద్రం న్యూస్ జూలై 1 హుజురాబాద్

పట్టణం లోని మున్సిపాలిటీ 15వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇంటి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు..
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లో భాగంగా హుజరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 15 వ వార్డు ఎస్ డబ్ల్యు కాలనీలో మంజూరైన మద్దెల సుమలత కి వార్డు ఆఫీసర్ శేఖరయ్య, సురేష్ బాబు కి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాన్ని అందజేసి ఇల్లుకు ముగ్గు పోయడం జరిగింది..
ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత, వార్డు అధ్యక్షులు కోడెం నర్సింగ్, కాంగ్రెస్ నాయకులు ఉప్పు శ్రీనివాస్,వేణు తదితరులు



ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది..
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ
ఇందిరమ్మ ఇండ్ల పథకం పేద ప్రజల ఆకాంక్షల నెరవేర్పుకు, వారికి నివాస హక్కును కల్పించేందుకు మంచి ఉదాహరణ,అని పేర్కొన్నారు

# ఆర్ కే రెస్టారెంట్ ను ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్



జనసముద్రం చింతపల్లి జూలై 1

చింతపల్లి మండలంలోని పోలేపల్లి గేట్ వద్ద ఏర్పాటు చేసిన ఆర్కే రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, ఆర్ కె రెస్టారెంట్ ను ప్రారంభించి, హొటల్ యజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భవాని పవన్




కుమార్, సీనియర్ నాయకులు కొలకులపల్లి కిషన్ రెడ్డి,మాజీ సర్పంచ్ గోవర్ధన్,మాజీ జడ్పీటీసీ మాస మంజుల భాస్కర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్, జంగయ్య, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజలు కార్యకర్తలు.



( జనసముద్రం న్యూస్ జూలై 1 )

మంత్రి కార్యాలయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. సోమాజిగూడలోని మంత్రి నివాసంలో. రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి ప్రజలు కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారుమంత్రివర్యులు సహృదయంగా స్పందిస్తూ,



ప్రజల అభివృద్ధి కోసం తన సేవలు ఎల్లప్పుడూ అంకితం చేస్తానని తెలిపారు.
సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు మంత్రి నేతృత్వాన్ని ప్రశంసిస్తూ, భవిష్యత్తు కార్యాచరణకు మద్దతుగా నిలిచారు.

# బస్టాండ్‌లో పెట్రోల్ బంక్ నిర్మాణం ఆపేయండి



జనసముద్రం న్యూస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:

దమ్మపేట ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో చేపడుతున్న పెట్రోల్ బంక్ నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేయాలని గ్రామ పెద్దలు సోమవారం ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాలకు వినతి పత్రం అందజేసి బస్టాండ్ ప్రాంతాన్ని కేవలం బస్సుల రాకపోకల కోసమే ఉపయోగించాలని, కోరారు.ఆ ప్రదేశంలో పెట్రోల్ బంక్ నిర్మాణం అనవసరమని స్పష్టం చేశారు.
ఈ మేరకు బస్టాండ్ నిర్మాణం ప్రజారవాణా సౌకర్యార్థమే చేపట్టినదని, అదే ప్రాంతంలో పెట్రోల్ బంక్ నిర్మిస్తే బస్టాండ్ ఉద్దేశం నిర్వర్థకమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.పెట్రోల్ బంక్ కోసం ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని, ప్రజల ప్రయాణ సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని తగిన నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు. త్వరితగతిన చర్యలు తీసుకుని బస్టాండ్ నాశనం కాకుండా చూడాలని స్థానికులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో చిన్న శెట్టి యుగేందర్. చిన్న శెట్టి సత్యనారాయణ. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ప్రభుత్వం వర్క్ షాప్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

( జనసముద్రం న్యూస్ జూలై 1 )

ఏపీ ప్రభుత్వం అమరావతిలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్న క్వాంటమ్ వ్యాలీపై విజయవాడలో జరుగుతున్న వర్క్ షాప్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్. పాల్గొన్నారు.
ఐటీ, ఫార్మా, వాణిజ్య, నిర్మాణ రంగాలకు చెందిన బహుళజాతి దిగ్గజ కంపెనీల ప్రతినిధులు వర్క్ షాప్ కు వచ్చారు. ప్రపంచవ్యాప్తంగా క్వాంటమ్ అండ్ ఎకో సిస్టమ్ పరిస్థితి గురించి చంద్రబాబుగారు వారిని అడిగి తెలుసుకున్నారు.




# ఎమ్మెల్యే సహకారంతో గ్రామాలను అభివృద్ధి పరుస్తాం
## వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్, కాంగ్రెస్ నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్



వెల్దండ,జూలై,01(జనసముద్రం న్యూస్)

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి పరుస్తామని వెల్దండ సింగిల్ విండో డైరెక్టర్, కాంగ్రెస్ నాయకుడు మట్ట వెంకటయ్య గౌడ్ అన్నారు.. సోమవారం వెల్దండ మండలం చొక్కనపల్లి గ్రామంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో 12 విద్యుత్ స్తంభాలను మంజూరు చేయించినట్లు ఆయన తెలిపారు. స్తంభాలను గ్రామాల్లో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు..
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సాయి రెడ్డి, రషీద్, తిరుపతి రెడ్డి, ఎర్ర శీను, కిష్టాల్ , మారేపల్లి శ్రీను, జంగయ్య, సుమంత్ తదితరులు ఉన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# అత్యవసర సమయంలో రక్తదానం



**కోరుట్ల నియోజకవర్గం,జూలై.01(జనసముద్రం న్యూస్ ):** మెట్‌పల్లి పట్టణంలోనిలిఅన్నా అని పిలవగానే ఎప్పుడు వెన్నంటే ఉండి ఏదైనా సమస్య వస్తే ఎంత పనిలో ఉన్న పని వదులుకొని మాతో ఉండే మా ఆత్మీయ అన్నయ్య పగడల నవీన్ (అరుణ్ హెయిర్ కటింగ్) మెట్పల్లి నుండి హైదరాబాద్ వరకు వెళ్లి రక్తదానం చెయ్యడం జరిగింది.మెట్పల్లి పట్టణానికి చెందిన ముత్యాల తరభయ్ హైదరాబాద్ పట్టణంలోని బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా అత్యవసర చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం అని డాక్టర్ చెప్పడంతో పేషెంట్ వాళ్లకు హైదరాబాద్ లో ఎవరు తెలియక డోనర్ కోసం ప్రయత్నిస్తూ ఉండగా మెట్పల్లి పట్టణంలోని అరుణ్ హెయిర్ కటింగ్ నిర్వాహకుడు పగడల నవీన్‌లిసమాచారం తెలుసుకొని లిమెట్పల్లి నుండి హైదరాబాద్ వరకు వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది. అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన పగడల నవీన్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, యువజన సంఘాల సభ్యులు, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

# నల్ల నెల మిద ఎర్రని సూరీడు కామ్రేడ్ మాదిరెడ్డి భాస్కర్ రావ్ వర్దంతి సందర్బంగా పలు సేవ కార్యక్రమాలు

**జనసముద్రం న్యూస్ : జూలై.01 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )** మాదిరెడ్డి భాస్కర్ రావ్ 34వ వర్ధంతి సందర్భంగా మాదిరెడ్డి ఇందుమతి భాస్కర్ రావ్ చార్టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైద్రాబాద్ లోని ఉప్పల్ సమీపంలోని స్వరూప్ నగర్ లోని శ్రీ కృష్ణ వృద్ధ ఆశ్రమంలో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మాదిరెడ్డి భాస్కర్ రావ్ ముని మనవరాలు హ్రీతిక శరణ్య చేతుల మీదుగా వృద్దులకు రైస్ బ్యాగ్ , టవల్స్, బట్టలు, అన్నదానం మరియు పండ్ల పంపిణీ చేయడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు.

# జిల్లా పరిషత్ పాఠశాలలో మాటూరి రాజు పదవి విరమణ వేడుకల్లో పాల్గొన్న నాయకులు



**జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగ పనిచేస్తున్న మాటూరి రాజు పదవి విరమణ వేడుకల్లో భాగంగా విద్యార్థులకు తన సొంత నిధులతో నోట్ పుస్తకాలు,పెన్స్, పెన్సిల్స్, రబ్బర్స్ మరియు కాంపస్ బాక్సులు పంపిణీ చేసిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవైస్ చిస్తీ మరియు విద్యాధికారి ఎంఈఓనాగవర్ధన్ రెడ్డి, యాదాద్రి జిల్లా బీజేపీ పార్టీ మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్ మరియు జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కోల్పుల అమరేందర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని,విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు,

పార్టీలకతీతంగా నాయకులు చల్లరగురుగుల రఘ బాబు, రంగశ్యామ్‌రాచమల్ల రమేష్ గౌడ్ పలువురు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు నిర్మమానికి శంకుస్థాపన



**కోరుట్ల నియోజకవర్గం,(జూలై.01)(జనసముద్రం న్యూస్ ):** మెట్‌పల్లి పట్టణంలోనికోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాలమేరకు మెట్‌పల్లి పట్నంలో 3 6 13 24 వ వార్డ్ లో ఇందిరమ్మ ఇల్లు నిర్మమానికి శంకుస్థాపన చేసిన మెట్ పల్లి పట్టన అధ్యక్షులు జెట్టి లింగం, యమ రాజయ్య, ఇట్టికార్యక్రమంలో మెట్‌పల్లి 6 వ వార్డు ఇంచార్జు బుర్రా మహేందర్, యాలేష్,13 వవార్డ్ ఇన్‌ఛార్జ్ కోముల సంతోష్ రెడ్డి, 24 వ వార్డ్ ఇన్‌ఛార్జ్ అదుర్తి హరిత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చలో పూసగూడెం కార్యక్రమానికి వెళ్తున్న వెలుతున్న మానె. రామకృష్ణను అడ్డుకున్న పోలీసులు.



**జనసముద్రం న్యూస్ జూలై.01**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

సీతారాం ప్రాజెక్టు నీరు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల సాగునీటికి, త్రాగునీటికి కూడా విడుదల చేయాలని చెలో పూస గుడెం కార్యక్రమం చేపట్టిన బిఆర్ఎస్ పార్టీ ఉద్యమంలో భాగంగా భద్రాచలం నుండి తరలి వెళ్తున్న బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మానె .రామకృష్ణను ఇతర బిఆర్ఎస్ నాయకులను అడ్డగించిన పోలీసులు పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్కు తరలించారు.

# పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**జనసముద్రం న్యూస్ జూలై.01 చందంపేట్**

చందంపేట ఎం ఈ ఓ చందర్ నాయక్ పదవి విరమణ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని సన్మానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

..ప్రతి ఉద్యోగి పదవి విరమణ సహజమని ఆయన అన్నారు.భవిష్యత్తులోసమాజసేవలోభాగస్వామ్యంకావాలని ఆయన అన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి కేతవత్ శంకర్ నాయక్,రమావత్ మోహన్‌కృష్ణ,గోసులశివ,సత్యనారాయణ, వాడిత్య బాలు, బలవద్ది రాజ్,శ్రీశైలం,తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఏఎం కరుణాసాగర్ సోమలక్ష్మి గారి పదవి విరమణ కార్యక్రమం



**జనసముద్రం న్యూస్ జూలై.01 దేవరకొండ**

దేవరకొండ పట్టణంలోని విష్ణు కాంప్లెక్స్ లో కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన గత 38.5 సంవత్సరాలుగా నీటి పారుదల శాఖలో డి ఈ ఈ గా విశిష్ట సేవలు అందించిన ఇరిగేషన్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ఎ. ఎం కరుణాసాగర్ సోమలక్ష్మీ గారి పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొని, శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ శాసన సభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్

# పేదలకు ఇండ్లు రేషన్ కార్డ్ ఇస్తే , బి ఆర్ఎస్ వాళ్లకు కడుపు లో మంట

- గృహ నిర్మాణ పథకాన్ని చూసి ఓర్వలేక అసత్య ప్రచారాలను మానుకో బిఆర్ఎస్ పార్టీ నాయకుల్లారా... ఖబర్దార్..
- బిఆర్ఎస్ పార్టీ అసత్య ప్రచారాలు ఇప్పటికైనా మానుకో ప్రజా సంక్షేమాన్ని సహకరించు...
- జిల్లా గ్రంథాలయ చైర్మన్: ఎండీ అవేస్ చిస్తీ



**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :** బిఆర్ఎస్ చేస్తున్న అవాస్తవ బూటకపు ప్రచారాలను ఖండిస్తూ భువనగిరి గెస్ట్ హౌస్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ గారి ఆధ్వర్యంలో జరిగింది ఇట్టి ప్రెస్‌మీట్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవే సృష్టి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను బోనగిరి పట్టణంలోని 35 వార్డుల లో లో జరుగుతున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని చూసి ఓర్వలేక బిఆర్ఎస్ బిజెపి పార్టీలు అసత్యపు బూటకపు అవాస్తవోపు ప్రచారాలను చేస్తున్నారు అట్టి ప్రచారాలను ప్రజలు ఎవరు నమ్మవద్దు అని చెప్పి ఈ సందర్భంగా అన్నారు నేడు 18 వ వార్డులో ఇందిరమ్మ కమిటీ సభ్యులు డబ్బులు తీసుకున్నారని చెప్పి ఆరోపణ చేస్తూ నిన్న మొన్న ఈరోజు హడావుడి చేస్తున్న టిఆర్ఎస్ నాయకుల్లారా మీరు ఎవరైతే డబ్బులు ఇచ్చారని చెబుతున్నారు వారి మాతోపాటు ప్రెస్ మీట్ లో కూర్చొని మేము ఎవరికీ డబ్బులు ఇవ్వలేదని గత పదిహేను రోజుల నుండి అధికారి వచ్చి జియో ట్యాగ్ చేయకపోవడం వల్ల నాకు బిల్లు రావడం లేదు అని అనే బాధతో నేను ఉంటే వారు వీరు వచ్చి డబ్బులు అడుగుతున్నారు ఇస్తేనే చేస్తారు లేకపోతే చేయమని అంటున్నారు అని చెప్పి మాట్లాడమని కొంతమంది వ్యక్తులు ప్రోత్సహించడం వల్ల నేను మాట్లాడాను కానీ నేను ఎవరికీ ఒక రూపాయి కూడా ఇవ్వలేదు అని నేను నా భార్య కలిసి ఈరోజు పాత్రికేయుల ముందు చెప్పడం జరిగింది అని అని అన్నారు పోతున్న ప్రమోద్ కుమార్ మాజీ మార్కెట్ చైర్మన్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఎవరి దగ్గర అయితే డబ్బులు తీసుకుంటున్నారు అని చెబుతున్నారు వారే మాతో పాటు ప్రెస్ మీట్ లో కూర్చొని ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో మేము ఎవరికీ డబ్బులు ఇవ్వలేదు అని చెప్పి వారు మాతోపాటు ప్రెస్ మీట్ లో కూర్చొని ప్రెస్ వారికి ప్రత్యక్షంగా చెప్పడం జరిగింది ఈ ఇట్టి విషయాన్ని డబ్బులు తీసుకున్నారు ఇందిరమ్మ కమిటీ సభ్యులు అని బూటకపు ప్రచారాలు చేస్తూ తమ రాబోయే కాలంలో తమ పార్టీకి ఎక్కడ ఇబ్బంది జరుగుతుందో కాంగ్రెస్ పార్టీ సన్నబియ్యం పథకము ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం జరుగుతా ఉంటే గల్లి గల్లి లో ఇంటింటా కాంగ్రెస్ పార్టీకి పటం కట్టాలి స్థానిక ఎన్నికలలో అని చెప్పి ప్రజలు అనుకుంటా ఉంటే తమ ఉనికికే ప్రమాదం అని చెప్పి బద్దకాల్సిందే ప్రయత్నం చేస్తున్న టిఆర్ఎస్ పార్టీ చర్యలను ప్రతి ఒక్కరు కూడా ఖండించారే తిప్పికొట్టాలని చెప్పి అన్నారు అలాగే పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని ఇది ప్రజలందరూ గమనించాలని చెప్పి కోరడం జరిగింది అలాగే మాజీ మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రవేశపెడతాఉంటే అమలు చేస్తా ఉంటే చూసి ఓర్వలేక తమ పార్టీలకు ఉనికి లేకుండా పోతుందని భయంతోటి అసత్యపు ప్రచారాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీని బద నామ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు ఇట్టి విషయాన్ని ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తిప్పికొట్టాలని చెప్పి బోనగిరి పట్టణంలో ఉన్న కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తున్నాం పట్టణ ప్రజలందరూ కూడా గమనించాలి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో పారదర్శకమైనటువంటి పాలన జరుగుతుంది ఎటువంటి అవినీతి అక్రమాలకు చోటు లేకుండా తాగు లేకుండా ప్రజలకు ఏదైతే అవసరం ఉందో అర్తి అవసరాలను తీర్చాలని ఏకైక ఎజెండాతో ఎమ్మెల్యే గారు పనిచేస్తున్నారని ప్రతిపక్ష పార్టీలు వారి మీద బురద జలాలను చూస్తే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఇరపాక నరసింహ మజహర్ బాయ్ ఆబేద్ ఆలి పడిగల ప్రదీప్ సలావుద్దీన్ కైరంకొండ వెంకటేష్ దర్గాయి హరిప్రసాద్ వడిచర్ల కృష్ణ యాదవ్ తాడూరి నరసింహ బర్రె నరేష్ గుర్రాల శ్రీనివాస్ వస్తువుల సాయి కీరేకా రమేష్ గంగా షాం చల్లగురుగుల రఘుబాబు రాచమల్ల రమేష్ దాకూరి ప్రకాష్, శివకుమార్ రంగ శ్యామ్ గౌడ్ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు ఇట్లు కూర వెంకటేష్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భువనగిరి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ల పునర్విభజన తుది జాబితా విడుదల చేసి హద్దులతో గందరగోళం అధికారులు ఇంటి నంబర్లు, కాలనీల పేర్లను ప్రకటించాలి :-మద్దెల దినేష్

**జనసముద్రం న్యూస్ : జూలై.01 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )** రామగుండం నగర పాలక సంస్థలోని 60 డివిజన్ల పునర్విభజన్లకు సంబంధించి జీవో ఎంఎస్ నంబర్ 145 ద్వారా శనివారం రాష్ట్ర పురపాలక శాఖ ఉత్తర్వులు విడుదల చేసిందని నగరంలో ఇటీవల విలీనమైన లింగాపూర్, వెంకట్రావుపల్లి, ఎల్కలపల్లి గేట్, అక్బర్ నగర్ గ్రామాలను కలిపి 60 డివిజన్లుగా విభజిస్తూ కేవలం హద్దులతో కూడిన తుది జాబితా అధికార పార్టీనేతలకు అనుకూలంగానే విడుదల చేశారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ విమర్శించారు.

అనంతరం అయిన మాట్లాడుతూ డివిజన్ల సరిహద్దుల ముసాయిదాకు, తుదిజాబితాకు మధ్య భారీమార్పులు చోటు చేసు కున్నాప్పటికీ తుది జాబితాలో అసలు ఇంటి నంబర్లు, కాలనీల పేర్లకు చోటివ్వాకపోవడం గమనర్హం, ఒక్కో డివిజన్కు కేటాయించిన హద్దుల్లో పొందుపర్చిన ఇంటి నంబర్లు,కాలనీల పేర్లను వెల్లడిస్తేనే 60 డివిజన్లపైన ఒక స్పష్టత వస్తుందన్నారు.

రామగుండం నగరంలో 60 డివిజన్ల విభజనపై తుది జాబితాలో డివిజన్ల హద్దులు మాత్రమే ఇవ్వడం గందరగోళం, అయోమయానికి దారితీస్తుందని, ఉత్తరం నుంచి తూర్పు, దక్షిణం, పడమర, తిరిగి ఉత్తరానికి హద్దులు మాత్రమే ప్రకటించడంతో చాలామంది నగరవాసులు డివిజన్ల సరిహద్దులను, బౌండ్రీస్,డివిజన్లను అంచనా వేయలేకపోతున్నారు.

డివిజన్లలో ఏ ఇంటి నంబర్ నుంచి ఏ ఇంటినంబర్ వరకు, ఏ కాలనీ అనేది ప్రకటిస్తేనే తుది జాబితాపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంటుందని, తుది జాబితా కూడా తప్పులతడకగా ఉందని కేవలం అధికార పార్టీ నేతలకు అనుకూలంగ టౌన్ ప్లానింగ్ అధికారి అతి ఉత్సాహం ప్రదర్శించి అధికారి కాకుండా అధికారపార్టీ నేతలాగ వ్యవరించారని దానికి ప్రధాన అధికారి కూడా అధికార పార్టీ నేతల మేప్పుకోసమే పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు, ఇలాంటి అవినీతి అధికారులు అధికార పార్టీ మెప్పు కోసమే పనిచేసే అధికారుల వాళ్ళ రిజర్వేషన్స్ కు కూడ భంగంకల్గితేఎవరుబాధ్యత వహిస్తారని ప్రశ్నించారు.

ఇలాంటి తప్పిదాలు చేస్తున్న అధికారులను ఈ ప్రాంతం నుండి అధికారులను బదిలి చేయాలని డిమాండ్ చేసారు. రామగుండం నగర పాలక సంస్థకు నూతన కమిషనర్ నియమించాలని అలాగే అధికార పార్టీ నేతలకు సహకరిస్తున్న అధికారులను బదిలీ చేయాలని లేని యడల మునిసిపల్ ఎన్నికల సమయంలో ఇలాంటి అధికారులు ఉంటే అధికార పార్టీనేతలకు ఏజెంట్ ళ్లుగా వ్యవహరిస్తారని ఆరోపించారు.

కావున హద్దుల విషయంలో గందరగోళం సృష్టించకుండా కార్పొరేషన్ డివిజన్ల పునర్విభజనపై తుది జాబితాలో ఉత్తరం, దక్షిణం, తూర్పు, పడమర హద్దులను కాకుండా ఇంటి నంబర్లను, కాళినిలుగా ప్రకటించాలని తప్పులు దొర్లినట్టు సమాచారం ఉందనివాటిని ఏ విధంగా సవరిస్తారని ప్రశ్నించారు. అధికారుల తిరుపట్ల డివిజన్ల పునర్ విభజన గందరగోళం సృష్టించిన తరుణంలో చాలా మంది ఆశవహులుహైకోర్టునుఆశ్రాయిస్తారనిహెచ్చరించారు .

# హైదరాబాద్ అసెంబ్లీ మీడియా పాయింట్ మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బీర్ల ఐలయ్య..



**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా :** తెలంగాణలోని పఠాన్ చెరువు, పాశమైలారంలో జరిగినదురదృష్టఘటనలో మృతి చెందిన కార్మికులు, సిబ్బంది పట్ల చింతిస్తూ వారి కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్లఅయిలయ్య ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్రరావు ఎంపిక వెనుక బీఆర్ఎస్ హస్తం ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య అసెంబ్లీ లోని మీడియా పాయింట్ లో సోమవారం సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించారు.

ఈసందర్భంగా బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ. కేసీఆర్ సూచనల మేరకే బీజేపీ అధిష్టానం రామచంద్రరావు ను రాష్ట్ర అధ్యక్షుడి గా ఎంపిక చేసిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ సూచనలతో బలహీన అధ్యక్షుడిని మోడీ, అమిత్ షా నియమించారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ విలీన ప్రక్రియ సాఫీగా సాగడం కోసమే రామచంద్రరావు ఎంపిక జరిగిదన్నారు. బీఆర్ఎస్ ను గట్టి గా వ్యతిరేకించే వారిని అధ్యక్షుడిని చేస్తే తమ పన్నాగం ఫలించదని కేసీఆర్ ఎత్తులు వేశరన్నారు.కేసీఆర్ ఎత్తులకు మోదీ, అమిత్ షా, నడ్డా తలవచ్చారన్నారు.

తెలంగాణలో బీజేపీ కార్యకర్తలు ఒకటి కోరుకుంటే అధిష్టానం మరో లా ఆలోచించిందన్నారు.

రామచంద్రరావు నాయకత్వంలో త్వరలో బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం అవుతందన్నారు..

రాష్ట్రంలో కాంగ్రెస్ ను, సీఎం రేవంత్ రెడ్డి ని ఆపడం కోసమే బీజేపీతో చేతులు కలపవడానికి బీఆర్ఎస్ నాయకులు సిద్ధమయ్యారని. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటే రాష్ట్రం లో తమకు నూకలు చెల్లినట్లేననికల్వకుంట్లకుటుంబంభయపడుతోందన్నారు. రేవంత్ రెడ్డి గారు ఇప్పటికే బీఆర్ఎస్ ను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించారు.. పార్లమెంట్ ఎన్నికల్లో జీరో చేశారు..స్థానిక సంస్థల్లో పోటీ చేయడానికి అభ్యర్థులు కూడా లేని స్థితికి బీఆర్ఎస్ చేరిందన్నారు..అందుకే బీజేపీలో విలీనం అవ్వడానికి ఉవ్విళ్లూరుతోందన్నారు.బీజేపీ నాయకత్వానికి బీసీలపైన ప్రేమ లేదని అన్నారు.

పార్లమెంట్ ఎన్నికల సమయంలో బీజేపీ కి బీఆర్ఎస్ అవయవ దానం చేసి 8 సీట్లు గెలిపించిందని.. బీజేపీకోసం తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మహత్య చేసుకుందన్నారు.తాను రాజకీయంగా చచ్చిపోయి బీజేపీ ని బతికించిందని..బీఆర్ఎస్ నాయకులు స్వయంగా బీజేపీకి ఓట్లు వేసి ఆ పార్టీ ఎంపీ అభ్యర్థులను గెలిపించారన్నారు. ఇప్పుడు ఆ రుణం తీర్చుకోవడానికి బీజేపీ అధిష్టానం రామచంద్రరావు లాంటి వీక్ నాయకుడిని అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. బీజేపీలో బీఆర్ఎస్ ను విలీనం చేయడానికి ఎప్పటి నుంచో కేసీఆర్, కేటీఆర్ ప్రయత్నిస్తున్నారు..కేసీఆర్ కూతురు కవిత స్వయం గా ఈ విషయాన్ని బయట పెట్టిందన్నారు. తాను తీహార్ జైలులో ఉన్నప్పుడే విలీన ప్రతిపాదన తీసుకువస్తే వ్యతిరేకించానని కవిత తేల్చి చెప్పిందన్నారు. కేటీఆర్, హరీష్ రావు గతంలో ఢిల్లీ వెళ్లి అర్ధరాత్రి బీజేపీ నాయకులతో మంతనాలు జరిపి వచ్చారని బీర్ల అయిలయ్య తెలిపారు.

# అక్కన్న మాదన్న దేవాలయ అభివృద్ధిపై టూరిజం రెవెన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే కుంభం



**యాదాద్రి భువనగిరి జిల్లా**
**(జూలై.01)జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండలం మహాదేవపూర్ గ్రామంలోని అక్కన్న మాదన్న దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,దేవాలయఅభివృద్ధిపై టూరిజం మరియు రెవెన్యూఅధికారులతోసందర్శించిసమీక్ష నిర్వహించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

ఈ కార్యక్రమంలో టూరిజం శాఖ జనరల్ మేనేజర్ ఉపేందర్‌రెడ్డి,భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి,తహసిల్దార్ శ్యాంసుందర్‌రెడ్డి,కన్సల్టెంట్‌శ్రీనివాస్‌గుప్తా, ఎంపీడీవోశ్రీనివాస్‌రెడ్డి,కాంగ్రెస్‌పార్టీరాష్ట్రనాయకులు గోలిపింగల్‌రెడ్డి,పంజాలరామాంజనేయులుగౌడ్,జిల్లా నాయకులుపొట్టోలశ్యామ్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్‌కావాడపుశివారెడ్డి,ధర్మకర్తలుదండెం ప్రభాకర్, రవీందర్,గాండ్లనాగేష్,దండెంరవీందర్,బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,వివిధ అనుబంధ సంఘాలనాయకులు,మాజీప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల శాంతి దీక్ష

**- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి నిర్మల మనోహర్**

**- కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి మేనిఫెస్టోలో 6 గ్యారంటీలు అమలు చేయాలి**



జనసముద్రం న్యూస్ జులై 1ఎల్కతుర్తి మండలం

ఎల్కతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారులు శాంతి దీక్ష కార్యక్రమము చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపునివ్వడం జరిగింది. ఈ పిలుపులో భాగంగా ఈరోజు ఎల్కతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఒక్కరోజు శాంతి దీక్ష చేయడం జరిగింది.

ఈ శాంతి దీక్షలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి నిర్మల మనోహర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం 2001 మొదలై 2014 వరకు కొనసాగి దాదాపు మలిదశఉద్యమంలో 1200 మంది ఆత్మబలిదానాలు చేసుకోవడం జరిగింది ,ఈ యొక్క ఆత్మ బలిదానాల వల్లనే తెలంగాణ సాధించుకోవడం జరిగింది, తెలంగాణ వచ్చినాక నీళ్ల ,నిధులు, నియామకాలు ,విద్య వైద్యం అని చెప్పి పది సంవత్సరాలు అధికారంలో ఉన్నటువంటి కేసీఆర్ గవర్నమెంట్ తెలంగాణ ఉద్యమకారులకు ఉరగబెట్టింది ఏమీ లేదని తేల్చి చెప్పడం జరిగింది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి మేనిఫెస్టోలో 6 గ్యారంటీలు అందులో ఆరో గ్యారెంటీ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని చెప్పడం జరిగింది, ఇప్పటివరకు కాంగ్రెస్ప్రభుత్వంఅధికారంలోకివచ్చిఇచ్చినటువంటి హామీలు ఇప్పటివరకు ఉద్యమకారుల గురించి కనీసం అసెంబ్లీలో ఉద్యమకారుల గురించి ఒక మాట మాట్లాడినటువంటి ప్రభుత్వం దాన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర పిలుపుమేరకు ఈ ఎల్కతుర్తి మండలంలో శాంతియుత దీక్ష చేయడం జరిగింది.

**ముఖ్యంగా మా డిమాండ్స్**

1) 250 గజాల ఇంటి స్థలము,2) జార?ండ్ రాష్ట్ర తరహాలోప్రతి ఉద్యమకారుడికి 25 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని,3) తెలంగాణ ఉద్యమకారుల కొరకు పదివేల కోట్లతో ఒక బోర్డు ఏర్పాటు చేయాలని, 4) ఉద్యమకారుల పిల్లలకు విద్యా వైద్యం ఉచితంగా ఇవ్వాలని, 5) రైల్వే, బస్సు పాసులు ఇవ్వాలని ఇవ్వాలని , డిమాండ్ చేస్తున్నాము,

ఈ యొక్క మా న్యాయమైన డిమాండ్స్ ను నెరవేర్చని యెడల రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యమకారుల సత్తా చూపుతామని డిమాండ్ చేస్తున్నాము, ఈ కార్యక్రమానికి సంఘీభావంగా బీఎస్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వేల్పుల రాజు ,బీఎస్పీఎస్ సీనియర్ నాయకులు ఎనగందుల శంకర్, బోయిని బాబు, సిపిఐ మండల కార్యదర్శి శనిగరపు రాజకుమార్ ,తెలంగాణ భూ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం రఘు, బీఎస్పీ సీనియర్ నాయకులు కామెర లక్ష్మణ్, ధర్మసమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు ,సిపిఐ నాయకులు తండ మొండయ్య,గడ్డం సంజీవ్ , రేణిగుంట్ల,సాంబయ్య, సంఘీభావం తెలిపారు, కార్యక్రమంలో మర్రి శ్రీనివాస్, జూపాక శ్రీనివాస్, మేకల రాజయ్య ,మర్రి అమరేందర్, పుట్ట ప్రతాప్ ,వంగ రమేష్, ముద్ర కోళ్ల శాంతమ్మ, పోతర బోయిన వజ్రమ్మ, పోతర బోయిన విజ్జమ్మ, మేకల భాగ్యమ్మ, చది రాధమ్మ, చదిరం ఎల్లమ్మ,, తదితరులు పాల్గొన్నారు.

# పోరాక్కుల దినోత్సవం సందర్భంగా సహపంతి భోజనాలు.







యాదాద్రి భువనగిరి జిల్లా:జనసముద్రం న్యూస్ జులై 1:

పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమంలో సహపక్తి భోజనాలు చేసిన ఆర్డీఓ క్రిష్ణా రెడ్డి, డెవలప్మెంట్ ఆఫీస్ శ్యామ్ సుందర్, ఏసీపీ మధుసూదన్ రెడ్డి

మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని 6 వ వార్డ్ ఇందిరానగర్ లో ఎమ్మార్వో జ్యోతి గారి ఆధ్వర్యంలో జరిగిన పౌరహక్కుల దినోత్సవంలో సహపక్తి భోజనాలు ఏర్పాటు చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు

యాదాద్రి జిల్లా ఆర్డీఓ క్రిష్ణా రెడ్డి గమాట్లాడుతూ ఎస్సి ఎస్టీలు తమకు హక్కుగా వచ్చే ప్రతి ఒక్క పథకంపై అవగాహనా చేసుకొని వినియోగించు కోవాలని అన్నారు. మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి జిల్లాలో అనేక మంది ఎస్సి ఎస్టీ ల పక్షాన నిరంతరం పనిచేస్తున్న డివిఎంసి సభ్యులు దాసరి తిరుమలేష్ ను అభినందించారు,

జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శ్యామ్ సుందర్ మాట్లాడుతూ ఎస్సి ఎస్టీ షెడ్యూల్ కులాలకు ప్రజలు చైతన్య వంతులు అయ్యి అన్ని రంగాలల్లో రానించాలని అన్నారు.

చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఇతర కులాల వారు ఎవ్వరైన కుల వివక్షత చూపినట్లుఅయితేచట్టపరమైన తీసుకొని బాధితులకు ప్రభుత్వ పక్షాన పరిహారం కూడా ఇస్తామని అన్నారు సహపక్తిభోజనాలుఏర్పాటు చేసిన డివిఎంసిసభ్యులు దాసరి తిరుమలేష్ ను అభినందిస్తూ గ్రామస్తులు అందరితో కలసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు

**దాసరి తిరుమలేష్ మాట్లాడుతూ**

ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తాను అనగానే పర్మిషన్ ఇచ్చిన కలెక్టర్ హనుమంతరావు గారికి ఈ కార్యక్రమం ఆలస్యం అయినప్పటికి వైటింగ్ చేసి సమావేశం ముగిసే వరకు ఉండి మాట్లాడి సహపక్తి భోజనాలు చేసిన ఆర్డీఓ క్రిష్ణారెడ్డి గారికి షెడ్యూల్ కులాల అధికారి శ్యామ్ సుదర్శన్ గారికి, చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి గారికి, మోత్కూర్ సిఐ వెంకటేశ్వర్లు కి మిగతా అధికారులకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియచేసారు

ఈ కార్యక్రమంలో మోత్కూర్ సిఐ వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో జ్యోతి, మున్సిపాలిటీ కమిషనర్ సతీష్, ఎంపిడిఓ, ట్రైని ఎస్ఐ నోయల్ రాజ్, హెచ్ఎం హెచ్ డబ్ల్యురాజాలు బాయి, ఆర్ ఐ సుమన్, హెల్త్ డిపార్ట్మెంట్అధికారులు, ఏఎన్ఎంనాగమణి, ఆయా శాఖల అధికారులు, అంగన్వాడీ టీచర్, ఆశ వర్కర్లు లలిత రేణుక, గ్రామస్తులు గడ్డం నర్సింహా, జిట్ట సోమయ్య, జంగ నాగయ్య, కందుకూరి ప్రకాష్, ఎర్రవెల్లి నర్సయ్య, దాసరి కనుకయ్య, కందుకూరి బిక్షమయ్య, జిట్ట చింత్తయ్య, వంగాల రాములు, జిట్ట సాయి కుమార్, దాసరి నరేష్, దాసరి నవీన్ కుమార్, బుశిపాక సతీష్, గడ్డం స్వామి, చిప్పలపల్లి గోవర్ధన్, దాసరి యాదయ్య, బుశిపాక సత్తయ్య, మహిళలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని అధికారులతో సహపక్తి భోజనాలు చేశారు.

# ప్రజా సమస్యల సాధన కై బి.జె.పి పోరుబాట







జనసముద్రం న్యూస్ జవహర్ నగర్

మీకు కళ్లు కనిపించడం లేదా?: రేవంత్ ప్రభుత్వంపై ఈటల ఫైర్

మీకు కళ్లు కనిపించడం లేదా?: రేవంత్ ప్రభుత్వంపై ఈటల ఫైర్

జవహర్‌నగర్‌లో ఇళ్ల కూల్చివేతలపై ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం

రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల జీవితాలతో ఆడుకుంటోందని తీవ్ర విమర్శలు

బంజారాహిల్స్‌లో కాంగ్రెస్ నేతల కబ్జాలను కాపాడుతున్నారని ఆరోపణ

నగరంలో 'హైడ్రా' పేరుతో ప్రభుత్వం చేపడుతున్న ఇళ్ల కూల్చివేతలు తీవ్ర రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఈ కూల్చివేతలపై మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ ఈరోజు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జవహర్‌నగర్‌లో పర్యటించిన ఆయన, పేద ప్రజల ఇళ్లను కూల్చివేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు.

జవహర్‌నగర్‌లో బాధితులతో మాట్లాడిన అనంతరం ఈటల మీడియాతో మాట్లాడుతూ.. 30, 60 గజాల స్థలంలో ఇల్లు కట్టుకునేవాడు ధనవంతుడా లేక నిరుపేదో ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. "చిన్న స్థలాల్లో గూడు కట్టుకుంటున్న వారిపై మీ ప్రతాపం చూపించడం సిగ్గుచేటు. మురు?ల్లారా.. మీకు కళ్లు కనబడటం లేదా?" అంటూ ప్రభుత్వంపై మండిపడ్డారు.

పేదల బతుకుల్లో మట్టి కొట్టడం ద్వారా ప్రభుత్వానికి ఏం లభిస్తుందని ఆయన నిలదీశారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలపై ఈటల సంచలన ఆరోపణలు చేశారు. బంజారాహిల్స్ వంటి ఖరీదైన ప్రాంతాల్లో ఎకరాకు రూ. 50 కోట్ల నుంచి రూ. 100 కోట్లు విలువ చేసే భూములను కాంగ్రెస్ నాయకులు కబ్జా చేశారని ఆయన ఆరోపించారు. ఆ అక్రమ కట్టడాలను, కబ్జాలను క్రమబద్ధీకరించేందుకే జీవో నెం.58, 59 తీసుకొచ్చారని ఆయన ధ్వజమెత్తారు. ఒకవైపు బడా నేతల కబ్జాలను కాపాడుతూ, మరోవైపు పూరి గుడిసెలను కూల్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

లంచాలు ఇవ్వని కారణంగానే అధికారులు గద్దల్లా వాలిపోయి పేదల ఇళ్లను నేలమట్టం చేస్తున్నారని ఈటల ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ ప్రభుత్వం పేదల జీవితాలతో చెలగాటమాడుతోందని, వారి ఉసురు కచ్చితంగా తగులుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఇలాంటి పిచ్చి వేషాలు మానుకోవాలని, నిరుపేదల విషయంలో తన వైఖరిని మార్చుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారీ ఉద్యమాన్ని చేపట్టాల్సి వస్తుందని ఈటల రాజేందర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు

## పదవీవిరమణ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే

## ఉద్యోగ విరమణ తర్వాత జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యలతో ఉండాలని ఆకాంక్షించారు

జగిత్యాల జూన్ 1జనసముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్

నీటి పారుదల శాఖ ధర్మపురి విభాగం నెంబర్ 4 ఈఈ కుంట నారాయణ రెడ్డి పదవీవిరమణ కార్యక్రమానికి జగిత్యాల జిల్లా కేంద్రంలో వి కె బి ఫంక్షన్ హాల్ లో హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్మాజీ ఇంచార్జి డియంహెచ్ఓ డా.యం డి.సమీయోదీన్ పదవి విరమణ కార్యక్రమానికి అర్ కే కన్వెన్షన్ కి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ డా.ప్రమోద్,ఇరిగేషన్ ఇంచార్జీ ఈఈ చక్రూనాయక్,డిప్యూటీడియంహెచ్ఓడా.శ్రీనివాస్,



డా.జైపాల్,కేడీసీసీ జిల్లా మెంబర్ముప్పాళ్ళరామచందర్ రావు,నారపాకరమేష్,వైద్యఅధికారులు,ఇరిగేషన్అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బిజెపి అధ్యక్షునిగా ఎన్నికైన రామచంద్రరావును అభినందించినకుంజా ధర్మ.

జనసముద్రం న్యూస్ జూలై 1
బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం

తెలంగాణ రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షునిగా ఎన్నికైన రామచందర్ రావు గారికి బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మారావు శ్రీరామచంద్రరావు కు అభినందనలు తెలియజేస్తూ హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి శు భాశీస్సులతో తెలంగాణలో బిజెపిని అధికారంలోకి తీసుకువస్తారని శ్రీ కుంజా తెలిపారు. భద్రాచలం బిజెపి నాయకులురాష్ట్రనూతన అధ్యక్షులు శ్రీరామచంద్రరావుకు శుభాకాంక్షలు తెలిపారు.





## నూతన టెక్నాలజీ సి ఈ ఐ ఆర్ ద్వారా మొబైల్స్ రికవరీ.. హుజురాబాద్ సిఐ కరుణాకర్



జనసముద్రం న్యూస్ జూలై 1 హుజూరాబాద్

సోమవారం రోజు హుజురాబాద్ పట్టణ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కరుణాకర్ హుజూరాబాద్ పిఎస్ పరిధిలో తరచుగా మొబైల్స్ పోతుండగా అట్టి మొబైల్స్ ను రికవరీ చేయడానికి ఒక టీం ఏర్పాటు చేసి ఆ టీం ద్వారా నూతన టెక్నాలజీ సి ఈ ఐ ఆర్ ద్వారా మొబైల్స్ లను ట్రేస్ చేసి 5 మొబైల్ ఫోన్లు అక్షరాల లక్ష రూపాయలు విలువ గల మొబైల్స్ ను రికవరీ చేసి వాటిని ,మొబైల్స్ పోగొట్టుకున్న వారిని పిలిచి వారికి అప్పగించడం జరిగింది. ఎవరైనా మొబైల్ పోయినచో పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేస్తే సి ఈ ఐ ఆర్ అనే టెక్నాలజీ ద్వారా రికవరీ చేయడం జరుగుతుందని కరుణాకర్ తెలిపారు. మొబైల్ అందుకున్న బాధితులు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కరుణాకర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## పేదోడి సొంతింటి కల నిర్మాణం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం.

## గృహ నిర్మాణం పథకం ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు..

జనసముద్రం న్యూస్,జూలై 1 యాదాద్రి భువనగిరి జిల్లా :



భువనగిరి పట్టణ 24వ వార్డ్ లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుమల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడితే ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలతో పేదవాడికి సొంతిల్లు నిర్మాణం చేపిస్తామని చెప్పిన మాట ప్రకారం. కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి అక్క చెల్లెలంతా ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈరోజు ఇండ్లు మంజూరైన లబ్ధిదారుల ఇంటికి భూమి పూజ చేసి శంకుస్థాపన చేసిన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తి కాంగ్రెస్ నాయకుడు చల్లగురుగుళ్ల రఘు బాబు , శ్యామ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వాడు ప్రజలు , పాల్గొనడం జరిగింది

## అపరి శుభతతో గ్రామస్తులకు తీవ్ర ఇబ్బంది



జనసముద్రం న్యూస్,జూలై 1

సంగారెడ్డి జిల్లా హత్నూర మండల్ కాసాల గ్రామంలో అపరిశుభత సమస్య తివంగా నెల కొద్దిగా గ్రామానికి సమీపంలో ఉన్న దేవులపల్లి దగ్గర సుగుణ కంపెనీ నుండి వస్తున్న దురా వాసన వల్ల గ్రామస్తులు నిత్తం ఇబ్బందులు పడుతున్నారు గ్రామస్తులు అనేక స్థాలు కంపెనీ యాజమాన్యం ని మరియు అధికారులు కలిసి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్య లు తీసుకోలేదు దురవాసన కారణంగా పొల్యూషన్ బయటికి చిన్నపిల్లలు సహా ప్రతి ఒక్కరికి తీవ్రంగా ఎలా చెప్తే బాగు చెప్తే బాగుంటుందా అధికారులు ఏం పని చేస్తున్నాడు వాళ్లు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు గ్రామస్తులు చానా ఇబ్బందీ అవుతుంది అనాలో వాళ్ళు వస్తున్నాయి ఈసారి అయినా అధికారులు పట్టించుకోవాలని కోరుతున్నాము గ్రామస్తులు సుగుణ కంపెనీ అధికారులు పట్టించుకోవాలని మండల్ పొల్యూషన్ మొత్తం వస్తుంది అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా గ్రామస్తులు చాలా ఇబ్బంది పడుతున్నారు ఆఫీసర్లకు అలాగే పని చేస్తారా గామస్తులు కోరుతున్నారు

## ఆర్థిక సాయం అందించిన చిన్ననాటి స్నేహితులు

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జూలై 01



మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని తపాల్ పూర్ గ్రామంలో ఇటీవలే కొత్తపల్లి మహేష్ గుండెపోటుతో మరణించారు. మహేష్ కి భార్య,పాప. విషయం తెలుసుకున్న తపాల్పూర్ గ్రామంలో అతనితో చదువుకున్న చిన్ననాటి స్నేహితులు (2008) అందరూ కలిసి మహేష్ పాప పేరు మీద 30,000 రూపాయలు డిపాసిట్ చేయడం జరిగింది.వాళ్ళ కుటుంబ ఖర్చులకి 2500 రూపాయలను ఆసరగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏనుగుల రాజేందర్,ఎదుల రాజేష్,కొడరి రాజశేఖర్,మ్యాకల లక్ష్మణ్,ఒడ్డిటీ నరేష్ పాల్గొన్నారు

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

## పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తిస్తాం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి
యాలాల్,బషీరాబాద్ (జూలై 1)

బషీరాబాద్, యాలాల్ మండల కేంద్రాలలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలసమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు,పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డితో కలిసి పాల్గొని, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పార్టీ పదవులు, నామినెటెడ్ పదవుల భర్తీకి నాయకులు,కార్యకర్తల నుంచి ఎమ్మెల్యేలు, పీసీసీ ఉపాధ్యక్షులు వినోద్ రెడ్డి గారు,ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేష్ మహారాజ్ గారు,అధికార ప్రతినిధి నరేందర్ దరఖాస్తులను స్వీకరించారు.





ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పార్టీ పదవులకు నాయకులు,కార్యకర్తలు అప్లికేషన్ చేసుకోండి.పాత, కొత్త తేడా లేకుండా కలిసి పనిచేయాలని సూచించారు.పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసి,ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. పార్టీ కోసం పనిచేసే వారికి పార్టీలో పదవులు వస్తాయని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, సర్పంచ్ టిక్కెట్ లు కార్యకర్తలు చెప్పిన వారికే, కార్యకర్తల మధ్యలోనే చర్చించి ఇస్తామనీ తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకివచ్చినతరువాత ప్రజలకు అందిస్తున్న సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గత నాయకులు జీవో లకే పరిమితం అయ్యారని అన్నారు.మన ప్రభుత్వం వచ్చాక,నేను ఎమ్మెల్యేగా గెలిచాక300-400కోట్లతోబషీరాబాద్ మండలంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారూ.

యాలాల్ మండలంలోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.యాలాల్ లోని జంటుపల్లి,శివసాగర్ ప్రాజెక్ట్ లను బాగు చేస్తామని అన్నారు.

గ్రామాలలో మన సర్పంచ్,ఎంపీటీసీ లు ఉంటే అభివృద్ధి ఎక్కువ జరుగుతుందని అన్నారూ.ప్రతి గ్రామంలో 20 లక్షల నుండి కోటి రూపాయల వరకు అభివృద్ధి పనులు చేశామని అన్నారు.చిన్న చిన్నపొరపాట్లు ఉంటే సరిదిద్దుకుందామని అన్నారు. బషీరాబాద్,యాలాల్ మండలాల్లో జరిగే అభివృద్ధిపై గ్రామాలలో చర్చించాలనీ అన్నారు.

ఇటీవల ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పత్రాలు అందజేశామని అన్నారు.పేదలందరికీ ఇందిరమ్మఇళ్లనుఅందిస్తామని తెలిపారు.గ్రామాలలో అందరితో మాట్లాడి పార్టీ అభ్యర్థులు గెలిచేల ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంసి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ప్రసాద్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని చూసి ఓర్వలేక బిఆర్ఎస్ బిజెపి పార్టీలు అసత్యపు బూటకపు ప్రచారాలు

## ప్రతిపక్ష పార్టీలు ఎమ్మెల్యే మీద బురద జల్లాలని చూస్తే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరు

-జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేస్ చిస్తీ
-టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్..
-మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి..

యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.01)
జనసముద్రం న్యూస్ భువనగిరి:-

బిఆర్ఎస్ చేస్తున్న అవాస్తవ బూటకపు ప్రచారాలను ఖండిస్తూ భువనగిరి గెస్ట్ హౌస్ లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఇట్టి ప్రెస్ మీట్ లో యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తీ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను భువనగిరి పట్టణంలోని 35 వార్డులలో జరుగుతున్న ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని చూసి ఓర్వలేక బిఆర్ఎస్,బిజెపి పార్టీలు అసత్యపు బూటకపు అవాస్తవాపు ప్రచారాలను చేస్తున్నారు.అట్టి ప్రచారాలను ప్రజలు ఎవరు నమ్మవద్దు అని చెప్పి ఈ సందర్భంగా అన్నారు.నేడు 18 వ వార్డులో ఇందిరమ్మ కమిటీ సభ్యులు డబ్బులు తీసుకున్నారని చెప్పి ఆరోపణ చేస్తూ నిన్న మొన్న ఈరోజు హడావుడి చేస్తున్న బిఆర్ఎస్ నాయకుల్లారా మీరు ఎవరైతే డబ్బులు ఇచ్చారని చెబుతున్నారు వారు మాతోపాటు ప్రెస్ మీట్ లో కూర్చొని మేము ఎవరికీ డబ్బులు ఇవ్వలేదని,గత పదిహేను రోజుల నుండి అధికారి వచ్చి జియో ట్యాగ్ చేయకపోవడం వల్ల నాకు బిల్లు రావడం లేదు అని,అనే బాధతో నేనుఉంటే,వారువీరువచ్చి డబ్బులు అడుగుతున్నారు ఇస్తేనే చేస్తారు.లేకపోతే చేయమని అంటున్నారు అని చెప్పి మాట్లాడమని కొంతమంది వ్యక్తులు ప్రోత్సహించడం వల్ల నేను మాట్లాడాను.కానీ నేను



ఎవరికీ ఒక రూపాయి కూడా ఇవ్వలేదు అని నేను నా భార్య కలిసి ఈరోజు పాత్రికేయుల ముందు చెప్పడం జరిగింది అని అని అన్నారు.పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మార్కెట్ చైర్మన్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఎవరి దగ్గర అయితే డబ్బులు తీసుకుంటున్నారు అని చెబుతున్నారు.వారే మాతో పాటు ప్రెస్ మీట్ లో కూర్చొని ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకంలో మేము ఎవరికీ డబ్బులు ఇవ్వలేదు అని చెప్పి,వారు మాతోపాటు ప్రెస్ మీట్ లో కూర్చొని ప్రెస్ వారికి ప్రత్యక్షంగా చెప్పడం జరిగింది.ఈ ఇట్టి విషయాన్ని డబ్బులు

తీసుకున్నారు ఇందిరమ్మ కమిటీ సభ్యులు అని బూటకపు ప్రచారాలు చేస్తూ తమ రాబోయే కాలంలోతమ పార్టీకి ఎక్కడ ఇబ్బంది జరుగుతుందో కాంగ్రెస్ పార్టీ సన్నబియ్యం పథకము,ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం జరుగుతా ఉంటే గల్లి గల్లి లో ఇంటింటా కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలి స్థానిక ఎన్నికలలో అని చెప్పి,ప్రజలు అనుకుంటా ఉంటే తమ ఉనికికే ప్రమాదం అని చెప్పి బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ చర్యలను ప్రతి ఒక్కరు కూడా ఖండించాలి తిప్పికొట్టాలని చెప్పి అన్నారు.అలాగే పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని ఇది ప్రజలందరూ గమనించాలని చెప్పి కోరడం జరిగింది.అలాగే మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజాపాలన ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రవేశపెడతాఉంటే అమలు చేస్తా ఉంటే చూసి ఓర్వలేక తమ పార్టీలకు ఉనికి లేకుండా పోతుందని భయంతోటి అసత్యపు ప్రచారాలు చేస్తూ కాంగ్రెస్ పార్టీని బద నామ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు.ఇట్టి విషయాన్ని ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తిప్పికొట్టాలని చెప్పి భువనగిరి పట్టణంలో ఉన్న కార్యకర్తలకు విజ్ఞప్తి చేస్తున్నాం.పట్టణ ప్రజలందరూ కూడా గమనించాలి.ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో

పారదర్శకమైనటువంటి పాలన జరుగుతుంది. ఎటువంటి అవినీతి అక్రమాలకు చోటు లేకుండా, తాగు లేకుండా ప్రజలకు ఏదైతే అవసరం ఉందో అట్టి అవసరాలను తీర్చాలని,ఏకైక ఎజెండాతో ఎమ్మెల్యే పనిచేస్తున్నారని ప్రతిపక్ష పార్టీలు వారి మీద బురద జల్లాలని చూస్తే కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని అన్నారు

ఈకార్యక్రమంలోమాజీకౌన్సిలర్లుఈరపాకనరసింహ, మజహర్ బాయ్,ఆబేద్, ఆలి,పడిగల ప్రదీప్, సలావుద్దీన్,కైరంకొండవెంకటేష్,దర్గాయిహరిప్రసాద్ ,వడిచర్ల కృష్ణ యాదవ్,తాడూరి నరసింహ,బర్రె నరేష్,గుర్రాల శ్రీనివాస్,వస్తువుల సాయి, కీరేకారమేష్,గంగా,షాం,చల్లగురుగులరఘుబాబు, రాచమల్ల రమేష్, దాకూరి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## జులై 4న ఎల్బీ స్టేడియంలో మల్లికార్జున ఖర్గే సభను ఘనవంతం చేయండి

-అండెం సంజీవ్ రెడ్డి , కోటంరెడ్డి వినయ్ రెడ్డి
- భువనగిరిలో సన్నాహక సమావేశం

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా

జులై 4న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న ఏఐసీసీ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున ఖర్గేగారిబహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ భువనగిరి జిల్లా కేంద్రంలో సన్నాహక సమావేశం జరిగింది.

ఈ సమావేశం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అండెం సంజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.

టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, భువనగిరి పార్లమెంట్ ఇంచార్జీలు కోటంరెడ్డి వినయ్ రెడ్డి, బొడ్డిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నూతి సత్యనారాయణ గౌడ్, ఈ.వి. శ్రీనివాస్ రావు గార్లు పాల్గొన్నారు.



సభలో వారు మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుండి గ్రామ శాఖలు, మండల శాఖలు, జిల్లా శాఖ కమిటీలు మరియు అన్ని అనుబంధ సంఘాల సభ్యులు భారీ సంఖ్యలో హాజరై సభను ఘనవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పార్లమెంట్ మరియు అసెంబ్లీ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, ఇన్‌చార్జిలతో సమన్వయం కలిగి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.

ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అబ్సర్వర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్, కాంగ్రెస్ నాయకులు రాచమళ్ళ రమేష్, సత్యనారాయణ, పాడిగేలా ప్రదీప్, శివ, అతహర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్, సురుపంగ చందు, ఎం ఎస్ యు ఐజిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు సందీప్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎండి.అసద్, ఎన్ ఎస్ యు ఐI జిల్లా కార్యదర్శులు ఎండి. మసూద్, నరముల కార్తీక్, మిస్ యు ఐ టౌన్ ఉపాధ్యక్షులు నేహాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ గా మురళి కృష్ణ చింతలపూడి అభివృద్ధి కి చేసిన, సేవలు మరువలేమని,చింతలపూడి మాజీ నియోజకవర్గ,ఏఎంసీ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి కొనియాడారు.

జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జులై 1

చింతలపూడి మండలంలో ఎంపీడీఓ రిటైర్మెంట్ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2005 లో ఏపీపి ఎస్ సి ద్వారా, మొదట ఈ ఓ పి ఆర్ ఆర్ డి గా ఉద్యోగం మొదలు పెట్టరాని తెలిపారు.

2017వ సంవత్సరంలో ఎంపీడీఓ గా ప్రమోషన్ వచ్చి తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేట నందు పనిచేసి 2023లో చింతపండు మండలానికి 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్ జిల్లా వేటపాక చేసి మరల చింతలపూడి మండలానికి ఎంపీడీవో గా వచ్చారని తెలిపారు.

ఆయన ఇప్పుడు నిరంతరయంగా నిరండంబరంగా సేవలు అందించాలని తెలిపారు.

మండలఎంపీపీ.రాంబాబు, జనసేన పార్టీ మండలం అధ్యక్షులు చిదరాల మధుబాబు మాట్లాడుతూ 2025సంవత్సరంలోగణతంత్రదినోత్సవసందర్భం గా ఏలూరు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవో గా అభినందనలు ప్రశంసలు పత్రంతో సత్కరించారని తెలిపారు

ఆయన చేసిన పని కాలంలో ఎవరిని నొప్పింపక, జిల్లా అధికారులు ఆదేశాలను తూచా తప్పకుండా పాటించే వారిని తెలిపారు.



## పౌర హక్కుల దినోత్సవం




జగిత్యాల జూన్ జనసముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్

జగిత్యాల మండలం లోని వెల్దుర్తి గ్రామము మాదిరే బావోజిపల్లి గ్రామములో ప్రతి నెల చివరి రోజు మండలంలోని ఒక గ్రామము నిర్వహించుటకు, ఈరోజు బావోజిపల్లి గ్రామములో రెవెన్యూశాఖ, పంచాయతీ రాజ్, సోషల్ వెల్ఫేర్ శాఖ,ఆధ్వర్యంలో ఎస్సీ/ఎస్టీ విద్యార్థులకు ప్రభుత్వ కల్పిస్తున్న స్కీం ల గురించి మొదలగు అంశాలపై అవగాహన కల్పించటం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో గిర్దావర్ భూమయ్య, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ అర్చన,పంచాయతీ కార్యదర్శి శ్రీనువాస్,కారోబర్ భరణి పాల్గొన్నారు.

## జగన్నాధపురం లో మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం.. అందజేసిన ఆర్ఎంపి మిత్రులు



జనసముద్రం న్యూస్, జూలై 1,ఎల్కతుర్తి మండలం

ఎల్కతుర్తి మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో ఇటీవల మా తోటి మిత్రుడు ఆర్ఎంపి వైద్యుడు చిర్ర సుదర్శన్ ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది అని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి చిత్రపటనికి నివాళులు అర్పించి వారికి మా సంఘం తరపున 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించాము అని మండల అధ్యక్షులు ఆడెపు శ్రీ వర్ధన్ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆడెపు శ్రీ వర్ధన్, బి సంతోష్, జి లక్ష్మీనారాయణ, ఎస్ రమేష్, సాతూరి ప్రభాకర్, ఎర్రగొల్ల తిరుపతి, చిర్ర ఉదయ చందర్, ఎర్రగొల్ల సదానందం, శ్రీపతి నరేందర్, ఏ కృష్ణమూర్తి, కె సదానందం, జి రాజు, సిహెచ్ చారి, జి ప్రశాంత్, కె శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ యాక్ట్ అమలు పై పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే






జగిత్యాల జూన్ జనసముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్

జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం లో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ జగిత్యాల జిల్లా ఆద్వర్యం లో అదనపు కలెక్టర్ బీఎస్ లత అధ్యక్షతన ఎస్సీ ఎస్టీ యాక్ట్ అమలు పై పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఆర్డివో మధుసూదన్,జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్, డిఎస్పి రఘు చందర్, జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం,మానిటరింగ్ కమిటీ సభ్యులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ సంబంధం మహిళను చంపిన ఆర్ ఎం పి



జనసముద్రం నల్లగొండ జిల్లా గుర్రంపోడ్ జులై 1

నల్లగొండ జిల్లా గుర్రంపోడ్ ఆర్ఎంపీ గా పని చేస్తున్న మహేష్ స్థానికంగా ఉన్న జ్యోతి అనే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు ఈ క్రమంలో కొద్ది రోజులుగా వీరి మధ్యలో గొడవలు జరుగుతున్నాయి దీంతో జ్యోతిని చంపాలని భావించి ఆమెను కారులో బయటకు తీసుకువెళ్లి బలవంతంగా గడ్డి మందు తాపించి విషపు ఇంజక్షన్ ఇచ్చాడు తర్వాత మట్టిలో పూర్చాలని భావించాడు. ఈ లోగా పోలీసులు వచ్చి మహిళకు ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందింది ఆర్ఎంపి మహేష్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు

## జన్నారం పట్టణ కేంద్రంలో బ్యాంకుల, ఏటిఎం ల సిసి కెమరాలను తనిఖీ చేసిన ఎస్ఐ జి అనుష

ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ జూలై 01

ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండల పట్టణ కేంద్రంలో ఎస్ బి ఐ యూనియన్ బ్యాంకుల ఏటిఎం సిసి కెమెరాలను జన్నారం మండల ఎస్సై జి అనుష తనిఖీ చేశారు. పట్టణ కేంద్రంలోని బ్యాంకుల వద్ద బ్యాంకు ఖాతాదారులు జాగ్రత్తతో ఉండాలని అన్నారు. ఎక్కువగా మోసం చేసేవారు బ్యాంకు పరిసరాలలో ఉండడం వలన వాళ్లు మాయమాటలతో లేదా వారి వాహనాల వెనుక వెళ్లి వారికి మాయమాటలు చెప్పడం గాని దొంగతనంగా లాక్కెళ్ళడంగానిజరుగుతున్నసంఘటనల పై వివరించారు.



ఎస్ఐ వెంట పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.




## బయ్యారంలో నేడు జాబ్ మేళా

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జులై 1

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు బయ్యారం గ్రామ సెక్రెటరీ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబాబాద్ జిల్లా ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ స్రవంతి ఆధ్వర్యంలో బయ్యారం మండలం గ్రామపంచాయతీ నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు, జాబ్ మేళాలో 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల యువతీ యువకులు పాల్గొనాలని, 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వయస్సు గల వారికి ఉచిత హాస్టల్ వసతి, ఉచిత శిక్షణ సుమారు రెండు నెలలు ఉంటుంది. అనంతరం శిక్షణ పూర్తి చేసిన వారికి 100% ఉద్యోగ అవకాశాలు ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ద్వారా కల్పిస్తున్నాం. కావున ఆసక్తిగల బయ్యారం మండల యువతీ యువకులు గ్రామపంచాయతీ నందు జరిగే జాబ్ మేళాలో పాల్గొని విజయవంతం చేయగలరు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## ఉద్యోగ విరమణ పొందిన మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె . వీరబ్రహ్మ చారి ని సన్మానించిన :-జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

**మహబూబబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ జూలై 1**

ఉద్యోగ విరమణ పొందిన మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మ చారి ని జిల్లా కలెక్టరేట్ నందు ఆయన ఛాంబర్ లో శాలువా మరియు పూల మాల వేసి జ్ఞాపిక తో ఘనంగా సన్మానించారు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..

సుదీర్ఘ కాలం సేవలందించిన అదనపు కలెక్టర్ ఎంతో బాధ్యతాయుతమైనఅధికారిగాపేరొందారనికొనియాడారు. అనంతరంవారి జీవితం కుటుంబ సభ్యులతో అనందంగా, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి, మహబూబాబాద్ టౌన్ పిఎస్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ కమిషనర్ కి శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ నాయకులు



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.01)జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ మున్సిపాలిటీ కి నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన పంజాల రాజేష్ ని ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయంలో కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి,ఘట్కేసర్ రైతు సహకార సంఘం మాజీ చైర్మన్లు సారా శ్రీనివాస్ గౌడ్,దొంకిని బిక్షపతి గౌడ్,సహకార బ్యాంక్ డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి,ఘట్కేసర్ మండల్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు.మాజీ ఎంపిటిసిలు,మాజీ సర్పంచులు,ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కమిటీ సభ్యులు,ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అనుబంధ కమిటీ అధ్యక్షులు,కార్యదర్శులు,క్రియాశీల కార్యకర్తలు,సీనియర్ నాయకులు,అవుషాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,అంకుషాపూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఎదులాబాద్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,మరి పల్లి గూడెం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ఘనపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,మాదారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుండే నాయకత్వపు లక్షణాలు కలిగి ఉండాలి.:-ఎంఈఓ శైలజ.

**జనసముద్రంన్యూస్:లక్షెట్టిపెట: జులై.01:**




విద్యార్థి దశ నుండే నాయకత్వపు లక్షణాలు కలిగి ఉండాలని ఎంఈఓ శైలజ అన్నారు. సోమవారం ట్రినిటీ పాఠశాలలో ఏర్పాటు చేసిన స్టూడెంట్ క్యాబినెట్ కి ముఖ్యఅతిథిగా స్థానిక ఎంఈఓ శైలజ, ఎస్సై సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈవో శైలజ మాట్లాడుతూ..పిల్లలకు ఇప్పటి నుండే నాయకత్వపు, లీడర్స్ లక్షణాలు ఎంతో ముఖ్యమని సూచించారు. చక్కని విద్యతో భవిషత్తు బాగుపడుతుందని అన్నారు. అనంతరం ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ... పిల్లలు జీవితంలో రాణించాలంటే విద్య చాలా కీలకం అని అన్నారు. విద్యతోనే బంగారు భవిష్యత్తు అని పేర్కొన్నారు. ట్రినిటీ పాఠశాలలో మొత్తం 1400 మంది పిల్లలున్నారని అన్నారు. అందులో నుండి 48 మంది విద్యార్థులను ఎన్నుకున్నామని వీరిలో స్కూల్ లీడర్స్ సైన్స్, మాథ్స్, లాంగ్వేజ్ లీడర్స్, డిసిప్లిన్ స్పోర్ట్స్, క్లాస్ లీడర్స్ గా విద్యార్థులకి బాధ్యతలు అప్పగించమని ట్రినిటీ పాఠశాల ప్రిన్సిపల్ జోసెఫ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వైస్ ప్రిన్సిపాల్ రాహుల్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సిపి నాయకుడు శంకర్ రెడ్డి మాతృమూర్తి మృతికి నివాళులు అర్పించిన శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి జనసముద్రం న్యూస్ జూలై 1**

రాయచోటి మండలం బొట్లచెరువు గ్రామ వైఎస్ఆర్ సిపి నాయకులు శంకర్ రెడ్డి , రామిరెడ్డి, ప్రతాప్ రెడ్డి ల మాతృమూర్తి వసంత పద్మావతమ్మ(80) అనారోగ్యంతో మృతి చెందారు.సోమవారం బొట్లచెరువులో పద్మావతమ్మ భౌతిక కాయాన్ని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోటశ్రీకాంత్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. ఆమె మృతిపట్ల సంతాపం తెలిపి, వారి కుటుంభ సభ్యులను పరామర్శించారు. వైఎస్ఆర్ సిపి నాయకులు ఖాదర్ వలీ,ఆదిరెడ్డి,సహదేవ రెడ్డి, ఆర్ట్స్ శంకర్, రాజారెడ్డి,ప్రతాప్ రెడ్డి తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్త మల్లెల్లి పరమానందం

### చనిపోయిన కుటుంబానికి ధైర్యం చెప్పి ఐదు 5000 రూపాయలు అందజేసిన తాళ్లూరి చంద్రశేఖర్ రెడ్డి (చిన్న బాబు)

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జూలై 1**



ప్రగడవరం పంచాయతీ దేశవరంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త మల్లెల్లి పరమానందం అనారోగ్య కారణంగా చనిపోయిన ఆ కార్యకర్త కుటుంబానికి ధైర్యం చెప్పి తన వంతు ఆ కార్యకర్త కుటుంబానికి మట్టి ఖర్చుల నిమిత్తం ఐదు5000రూపాయలుఅందజేసినప్రగడవరంతెలుగుదేశ ం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్లూరి చంద్రశేఖర్ రెడ్డి చిన్న బాబు టిడిపి కార్యకర్తలతో కలిసి సహాయం చేయటం జరిగింద

## మానవత్వ దృక్పథాన్ని చాటుకున్న గోపాలపురం ఎమ్మెల్యే.



**జనసముద్రం న్యూస్ జూలై 1**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలం.**

వేల చింతల గూడెం గ్రామానికి చెందిన గర్భిణి వార లక్ష్మీ ప్రసవ సమయంలో మృతి చెందడంతో ఆమె కుమార్తె గీతామాధురి తల్లి ప్రేమను కోల్పోయింది ఈ విషాద సమయంలో ఆ చిన్నారికి ఓదార్పుగా భవిష్యత్తు కు అండగా నిలిచేందుకు గోపాలపురంఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ముందుకు వచ్చి గ్రామ పెద్దలు మరియు టిడిపి నాయకుల సమక్షంలో 4 లక్షల రూపాయల సహాయాన్ని చిన్నారి గీతామాధురికి అందించారు ఈ మొత్తం ఆమె పేరు మీద డిపాజిట్ చేసి ఆమె వందుతా విద్య పొందేలా కుటుంబానికి సూచించారు

ఈ చిన్నారి గీతామాధురి చదువు భవిష్యత్తు కోసం నేను నా వంతు బాధ్యత తీసుకుంటాను ఆమె జీవితంలో వెలుగు వెదజల్లేందుకు అన్ని విధాల నా సహాయం ఉంటుంది అని మద్దిపాటి వెంకటరాజు అన్నారు విషాద సమయంలో ఆమెకు తల్లి జ్ఞాపకాలు మాత్రమే మిగిలినప్పటికీ భవిష్యత్తుకు వెలుగులో నింపేలా అండగా నిలిచారు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

## ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులకు సన్మానం

**మహబూబబాద్ జిల్లా ప్రతినిధి,జనసముద్రం న్యూస్ జులై 1**

మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉద్యోగ విరమణ పొందిన పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పూలమాలలు, శాలువాలు, మరియు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ.. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతాయుతమైన విధులు నిర్వర్తించి పోలీస్ శాఖకు ఎనలేని సేవలు అందించి అధికారుల మన్ననలు పొందారని జిల్లా ఎస్పీ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. ఉద్యోగ విరమణ చేసిన మీరు ఇకపై భావి జీవితం కుటుంబసభ్యులతోఅనందంగా,ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

ఉద్యోగ విరమణ పొందిన వారు ఎం . వెంకటేశ్వర్లు (ఇన్స్పెక్టర్, సైబర్ క్రైమ్) రాంజీ నాయక్ ( ఎస్సై , తొర్రూర్ పిసి )

ఎండి. రహ్మత్ అలీ ( ఏఎస్ఐ -260, మహబూబాబాద్ రూరల్ పి ఎస్ ) సిహెచ్. నర్సయ్య ( ఏ ఆర్ హెచ్ సి -259, డిఏఆర్ మహబూబాబాద్)

ఈ కార్యక్రమంలో ఏ యర్ డిఎస్పి శ్రీనివాస్,



సైబర్ క్రైమ్ డిఎస్పి శ్రీనివాస్, మహబూబాబాద్ డిఎస్పి తిరుపతి, డిఎస్పి మోహన్, డిఎస్పి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, రూరల్ సీఐ సర్వయ్య, ఆర్ ఐ లు అనిల్, సోములు, నాగేశ్వర రావు మరియు ఎస్ఐ దీపిక పలువురు పాల్గొన్నారు.

## ప్రజలకు ఉన్నత సేవలు అందిస్తే ఆ ఉద్యోగికి తగిన గుర్తింపు

- మంచి పేరుకు మారుపేరు అనంత చారి..
- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**ఓడి చెరువు,జనసముద్రం న్యూస్,జూలై 01:-**

ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తే ఆ ఉద్యోగికి ప్రత్యేక స్థానం లభిస్తుందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.ఓడిచెరువు మండల తహశీల్దార్ అనంత ఆచారి కి సోమవారం పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరై మాట్లాడారు.విధుల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారికి ప్రజల్లో ఎల్లప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు.అనంత ఆచారి ఒక టైపిస్ట్ గా 1987 లో ఉద్యోగ జీవితం ప్రారంభించి సుమారు 39 ఏళ్లు రెవిన్యూ ఉద్యోగిగా పనిచేశారు.ఇంత కాలం సేవలు అందించారు.అంటే అనంత ఆచారి సతీమణి అమృతవల్లి కృషితోనే సాధ్యమైందన్నారు. ఒక ఉద్యోగిగా టైపిస్ట్ గా ఉద్యోగాన్ని ప్రారంభించి



జూనియర్ అసిస్టెంట్ , సీనియర్ అసిస్టెంట్ గా డిప్యూటీ తహశీల్దార్ గా రొద్దం, ఓడి చెరువు మండల తాసిల్దార్ గా ఉద్యోగ విధులు నిర్వర్తించి ఈరోజు పదవీ విరమణ చేశారని పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగికి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అన్నారు.అనంత ఆచారి ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఆనంద జీవితం గడపాలని మాజీ మంత్రి ఆకాంక్షించారు. అనంతరం అనంత ఆచారి ఆయన సతీమణి



అమృతవల్లిని శాలువతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మండల కన్వీనర్ జయచంద్ర మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు తుమ్మల మహబూబ్ బాషా, అంజినప్ప పీట్ల సుధాకర్,నిజాం, శివారెడ్డి,సర్పంచ్ శంకర్ రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులు, టీడీపీ,బిజెపి,జన సేన నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

## ముఖ్య అతిదిగా పాల్గొన్న వికారాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (జూలై 1)**

పెద్దేముల్ మండల కేంద్రం లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు,పరిగి ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డితో కలిసి పాల్గొని,కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పార్టీ పదవులు,నామినెటెడ్ పదవుల భర్తీకి నాయకులు,కార్యకర్తల నుంచి ఎమ్మెల్యేలు, పీసీసీ ఉపాధ్యక్షులు వినోద్ రెడ్డి,అధికార ప్రతినిధి నరేందర్ దరఖాస్తులను స్వీకరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ

పార్టీ పదవులకు నాయకులు,కార్యకర్తలు అప్లికేషన్ చేసుకోవాలని,పాత, కొత్త తేడా లేకుండా కలిసి పనిచేయాలని సూచించారు.పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసి,ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. పార్టీ కోసం పనిచేసే వారికి పార్టీలో పదవులు వస్తాయని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, సర్పంచ్ టిక్కెట్ లు కార్యకర్తలు చెప్పిన వారికే, కార్యకర్తల మధ్యలోనే చర్చించి ఇస్తామనీ తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు అందిస్తున్న సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.గత నాయకులు జీవో లకే పరిమితం అయ్యారని అన్నారు.



మన ప్రభుత్వం వచ్చాక,నేను ఎమ్మెల్యేగా గ్రామాలలో మన సర్పంచ్,ఎంపీటీసీ లు ఉంటే అభివృద్ధి ఎక్కువ జరుగుతుందని అన్నారూ.ప్రతి గ్రామంలో 20 లక్షల నుండి కోటి రూపాయల వరకు అభివృద్ధి పనులు చేశామని అన్నారు.చిన్న చిన్న పొరపాట్లు ఉంటే సరిదిద్దుకుందామని అన్నారు.

పెద్దేముల్ మండలములో జరిగిన అభివృద్ధిపై గ్రామాలలో చర్చించాలనీ అన్నారు.

పెద్దేముల్ మండలంలో మొదటి విడతలో 750 మందికిఇందిరమ్మఇళ్లనిర్మా పత్రాలు అందజేశామని అన్నారు.గతం లో ఏ నాయకుడు కూడా కోట్పల్లి ప్రాజెక్ట్ అభివృద్ధి చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాయేడాదినరకాలములోనే90కోట్ల రూపాయల నిధులు తేవడం జరిగిందని తెలిపారు. పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను దశల వారిగా అందిస్తామని తెలిపారు.గ్రామాలలో అందరితో మాట్లాడి పార్టీ అభ్యర్థులుగెలిచేలప్రణాళికనుసిద్ధంచేసుకోవాలన్నారు .ఈ కార్యక్రమములో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్,మండల అధ్యక్షుడు కొండాపురం గోపాల్,గ్రామకమిటీ అధ్యక్షులు నర్సిములు,కోట్పల్లి మార్కెట్ కమిటి చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి, టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ రియాజ్,సీనియర్నాయకులుగాజీపూర్నారాయణరెడ్డి ,మహిపాల్రెడ్డి,యెల్లారెడ్డి,నర్సిములు,శోభారాణి,యువనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం అవగాహన సదస్సు

## -పాల్గొన్న ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ తాల్క రాములు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా జులై.01)జనసముద్రం న్యూస్ :**

పోచారం మున్సిపాలిటీ యంనంపేట రెండవ వార్డు అంబేద్కర్ భవన్ వద్ద ఏర్పాటుచేసిన పౌర హక్కుల దినోత్సవం అవగాహన సదస్సులో పాల్గొన్నా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ తాల్క రాములు.పోచారం మున్సిపాలిటీ యమ్నంపేట రెండో వార్డులోని అంబేద్కర్ కమిటీ హాల్ లో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించాడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఘట్కేసర్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ కావ్య రెడ్డి పాల్గొని ఆమె మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీఅణగారినవర్గాలు దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై వారికి ప్రభుత్వం వారిచే అందించే





పథకాలను తెలియజేయడం జరిగినది.

దళితులు ఇంకా ఎవరైనా ఏదైనా సమస్యలు ఎదుర్కొన్నట్లయితే మా దృష్టికి తీసుకురాలి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి,సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ హెచ్ డబ్ల్యు ఓ ధనియానాయక్,వార్డ్ఆఫీసర్అనిల్కుమార్,సూపర్వైజర్ సదానంద్,మీసాల యోగానంద,జాన్ మోహన్, గ్రామప్రజలు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అమ్మిరెడ్డి మాస్టారు స్వచ్ఛంద పదవి విరమణ కార్యక్రమం

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,జులై:01**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం కి చెందినకొవ్వూరి అమ్మిరెడ్డి మాస్టారు, 30సంవత్సరం లు నుండి మాస్టారు గా తమ ప్రయాణం మొదలు పెట్టారు. 1995జూన్లో, మొదటి గా రాజోలు మండలం శివ కోడు గ్రామం లో స్కూల్ అసిస్టెంట్ సోషల్ గా పని చేసి రంగంపేట మండలం దొంత మూరు, అనపర్తి మండలం పోలమూరు,

బిక్కవోలు మండలం కానేడు, బలభద్రపురం లో,పని చేస్తుండగా, 2011లోప్రధానోపాధ్యాయులు గా పదవి బాధ్యత లు చేపట్టి పందల పాక మెల్లూరు కొంకుదురు, ఊళపల్లి, పాఠశాల లో ప్రధాన ఉపాధ్యాయ లు గా పని చేశారు ఎంతో మంది విద్యార్థుల ఉన్నతి స్థానము లో ఉండడానికి తమ కృషిచెప్పలేనిది,ఈరోజుఊలపల్లిలోప్రధానోపాధ్యాయలు గా పని చేస్తూ స్వచ్ఛందంగా పదవి విరమణ తీసుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమం లో బిక్కవోలు మండలం ఎంపీపీ తేతలి సుమ, మరియు కూటమి నాయకులు



తొండపు సురేష్ కుమార్ రెడ్డి చేతులు మీద గా ఆయన స్కూల్ కి చేసిన సేవలు కు ఆయన క్రమ శిక్షణకు మారు పేరు అని అభినందనలు తెలియచేసి సన్మానం చేశారు

ఈ కార్యక్రమం లోబిక్కవోలు మండలం ఎమ్ ఈ ఓ, సి హెచ్ వీ వీ సత్యనారాయణ, మండపేట మండలం ఎమ్ ఈ ఓ సి ఎచ్ సోమిరెడ్డి, జిల్లా ఎచ్ ఎమ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొండపల్లి రమణ, కూటమి నాయకులు, ఊలపల్లి క్లస్టర్ ఉపాధ్యాయ ఉపాధ్యనులు మరియు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైనది:-ఎంఈఓ



**జనసముద్రం న్యూస్ జులై:01 డిండి :-**

నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా సేవలందించిన పాపిరెడ్డి పదవి విరమణ సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని సోమవారంపాఠశాలఆవరణలోఘనంగానిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి గోప్యా నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైనదని, ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సహజమని తెలిపారు.ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా, చిరకాలం గుర్తిండిపోయేలా సేవలందించాలని కోరారు.అనంతరం పాపిరెడ్డి-రజిత దంపతులను విద్యార్థులు,తోటి ఉపాధ్యాయ బృందం,సిబ్బంది మరియు మండలంలోని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు.వారి శేషజీవితాన్ని ఆయురారోగ్యాలతో,నిండు నూరేళ్ళు,సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు జన్మదిన వేడుకలు

**వెల్దండ,జూలై,01(జనసముద్రం న్యూస్)**

కడ్తాల్ పట్టణంలో అచ్చంపేట మాజీ శాసనసభ్యులు నాగర్ కర్నూల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గువ్వల బాలరాజ్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మహేష్ రాథోడ్ కంబాలపల్లి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ మాజీ సర్పంచ్లు సాయిలు అచ్చంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్ మాజీ సర్పంచులు నాయకులు కార్యకర్తల సమక్షంలో కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ మాజీ డైరెక్టర్ లయక్ అలీ, మాజీ సర్పంచ్ రాజేష్ నాయక్, మంగళపల్లి నరసింహ, మహేష్ ముదిరాజ్, యువజన సంఘం నాయకులు కుంభం ప్రవీణ్ గౌడ్,వేముల రాజేశ్వరరావు,



జిశ్రీను, మరియు బీఆర్ఎస్ పార్టీనాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ కమిషనర్ కి శుభాకాంక్షలు తెలియజేసిన వేముల మహేష్ గౌడ్

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.01)జనసముద్రం న్యూస్**

ఘట్కేసర్ పురపాలక సంఘం నూతన మున్సిపల్ కమిషనర్గాపి.రాజేష్బాధ్యతలుచేపట్టినశుభ సందర్భంగా వారిని మున్సిపల్ కార్యలయంలో మర్యాపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గంబి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్,మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాల్ యాదవ్,రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కొంతం అంజి రెడ్డి,సహకార బ్యాంక్ మాజీ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ మరియు కీసర గుట్ట ఆలయ ధర్మకర్త సగ్గ అనిత,మాజీ వార్డు సభ్యులు మీసాల సుధాకర్ రావు,ఎదులాబాద్ గ్రామ



మాజీ అధ్యక్షులు బింగి రాజేందర్ గౌడ్,పార్టీ సీనియర్ నాయకులు బొక్క సుధాకర్ రెడ్డి,కట్కూరి నర్సింగ్ రావు,ఎండీ.ఫారూక్,ఎండీ.అశ్రఫ్,బత్తిని ప్రవీణ్ గౌడ్, మేకల సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం

## అందజేసిన ఇన్ఫోసిటీ ప్రాజెక్ట్స్ చైర్మన్ జి ఎం రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.01)జనసముద్రం న్యూస్**

పోచారం మున్సిపాలిటీ రాజీవ్ గృహకల్పలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ నల్ల పోచమ్మ దుర్గమ్మ అమ్మవార్ల ఆలయ నిర్మాణానికి ఆదర్శ యూత్ అధ్యక్షులు శివ చౌదరి,మధు ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఇన్ఫోసిటీ ప్రాజెక్ట్స్ చైర్మన్ జి ఎం రెడ్డి ని సంప్రదించగా సోమవారం రోజున ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా లక్ష రూపాయల నగదును శివా చౌదరి మధులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి సహకరించిన దాత జి ఏం రెడ్డి కి ఆలయ నిర్మాణ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జులై 1:**

24.06.25 వా తేది నా జరిగిన రోడ్డు ప్రమాదంలో కలిగిన గాయలకు కొలుకోలేక సాయి ప్రకాష్( 25) తండ్రి నాగేంద్ర యేమిగనూరు గ్రామానికి చెందిన సోమవారం కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఒంటిమిట్ట పోలీసులు తెలిపారు

## అనంతపురం గంగమ్మ దేవస్థానం హుండీ లెక్కింపు

## పోలీస్ అధికారుల, గ్రామ పెద్దల, సమక్షంలో లెక్కింపు





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జులై 1**

లక్కిరెడ్డి పల్లి మండలము అనంతపురం గ్రామంలో ఉండే శ్రీ అనంతపురం గంగమ్మ దేవస్థానము హుండీ ని సోమవారం ఉదయం 10 గంటల నుంచి ఊరు పెద్దల మరియు పోలీసుల సమక్షంలో 30 మంది రాయచోటి నుంచి బాలాజీ సేవ సమితి భక్తులు పాల్గొని లెక్కించడంజరిగినది03.03.2025నుండి30.06.2025 వరకు 120 దినములకు గాను రూ.6.51.380.00.లు బంగారము11.180.గ్రాములు.సిల్వర్072.890.గ్రాములు వచ్చి నట్లు ఆలయ ఈఓ కె శ్రీనివాసులు .తెలిపారు హుండీ లెక్కింపు కు పర్యవేక్షణ కు గాను అన్నమయ్య జిల్లా దేవాదాయ శాఖ అధికారి సి విశ్వనాథ్.లక్కిరెడ్డిపల్లి పోలీసులు ఆంధ్ర గ్రామీణ బ్యాంకు సిబ్బంది గ్రామ పెద్దలు.రాయచోటి బాలాజీ సేవా సమితి.భక్తులు పాల్గొన్నారు.ఈ మొత్తము ను గ్రామీణ బ్యాంకు నందు జమ చేసినట్లు కే శ్రీనివాసులు తెలిపారు.

## ఓల్డ్ మల్కాజిగిరి లో సీసీ రోడ్డు పనులు ప్రారంభం.



**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జులై 1**

ఓల్డ్ మల్కాజ్గిరి లో సీసీ రోడ్డు ప్యాచ్ పనులను మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ మరియు అధికారులు మరియు స్థానికులతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్బంగా శ్రవణ్ మాట్లాడుతూ ఓల్డ్ మల్కాజ్గిరి నుండి సర్దార్ పటేల్ నగర్ వరకు వివిధ సందులలో దాదాపు 80 లక్షల రూపాయలతో పూర్తి స్థాయిలో ప్యాచ్ వర్క్ చెప్పటాలని నిర్ణయించినట్లు తెలిపారు.

పనులలో నాణ్యత పాటించాలని అధికారులను కోరారు. ఎం స్టీ ఆర్ నుల ను హైడ్రా కు ఇవ్వడం వల్లే సమస్యలు మన్సూన్ పనులను చెసే ఎం స్టీ ఆర్ సిబ్బందిని హైడ్రా కు అప్పగించడం వల్ల స్థానిక అధికారుల చేతిలో లేబర్ లేక పనులు ఆలస్యమైతున్నాయి.

**భవానీనగర్ లో బోరెవెల్**

141 డివిజన్ లో భవాని నగర్ లో ఎంపీ లాడ్స్ లో చెప్పట్టిన బోరెవెల్ పూర్తియినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమం లో ఏ. ఈ నవీన్, రమేష్, బిజెపి సీనియర్ నాయకులు సునీల్ యాదవ్, వెంకట్ యాదవ్,బాలరాజ్,అశోక్,బాబా,లక్సమాన్,రాంలీల,ఎత్తమ్మ,భాగ్యలష్మి, అండాలు, కళావతి, ఇందిరా, కల, అనిత,ప్రవీణ, భానురేఖ తదితరులు పాల్గొన్నారు.

## తలుపుల మండలంలో కార్డన్ అండ్ సెర్చ్: 150 లీటర్ల సారా ఉట్టి ధ్వంసం





**జనసముద్రం న్యూస్, జులై 1, కదిరి:**

కదిరి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ పీ. నాగేంద్ర గారి ఆధ్వర్యంలో, తలుపుల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ కె. నరసింహుడు మరియు సర్కిల్ సిబ్బందితో కలిసి తలుపుల మండలం చంద్రనాయక్ తండ గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.

ఈ తనిఖీలలో మొత్తం 150 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని ఉట్టి ధ్వంసం చేశారు. గ్రామ ప్రజలకు హెచ్చరికగా, సారాయి తయారీ మరియు విక్రయాల్లో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ నాగేంద్ర తెలిపారు.

ఇలాంటి అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోను సహించబోమని స్పష్టం చేశారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram